## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:261 | బుధవారం ఏప్రిల్ 22, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## మహిళా రిజర్వేషన్లను నీరుగార్చడమే కాంగ్రెస్ లక్ష్యం: పురందేశ్వరి



రాజమహేంద్రవరం: మహిళా రిజర్వేషన్లను నీరుగార్చడమే కాంగ్రెస్ లక్ష్యమని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి ఆరోపించారు. రిజర్వేషన్ల ఫలాలు తక్షణమే అందించేందుకు కేంద్రం ఇటీవల చట్టసవరణ బిల్లు తీసుకొచ్చిందని అన్నారు. మహిళలను వంచించిన కాంగ్రెస్ పార్టీ.. వారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# తమిళ భవిష్యత్ కోసం

# ఎన్‌డిఎకు ఓటేయండి

## పూర్వవైభవం రావాలంటే మార్పు రావాలి



2లో..

### మోడీ నేతృతత్వంలో దేశానికి సమర్థ నాయకత్వం

### ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు మీడియా సమావేశం

తమిళ ప్రజల భవిష్యత్తు కోసం తానే స్వయంగా చెన్నైకి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపుతో ఆలోచిస్తారని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు ఓటు వేయాలని ఆయన కోరారు. తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలి. దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉంది. సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు ప్రజలను కోరుతున్నా. సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశంలో చెన్నై కీలక స్థానంలో ఉందని.. ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. నగర అభివృద్ధి గణనీయంగా మందగించిందని.. చెన్నై ఎయిర్‌పోర్టు పరిస్థితి సంతృప్తికరంగా లేదన్నారు. బెంగళూరు, హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందాయని.. ఐటీ, మౌలిక వసతులు, పెట్టుబడుల విషయంలో ముందున్నాయని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తమిళనాడులో సీఎం చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఎన్డీఏకి మద్దతు కోరుతూ చెన్నైలో చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు ఎన్‌డిఎ నేతలు కూడా పాల్గొన్నారు.

2లో..

### మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు..

## ఖర్గే వివరణ



2లో..

## అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే ఢిల్లీ వెళ్లా:



2లో..

## చర్చలు తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు: ట్రంప్



2లో..

## శ్రీశైలం ఘాట్‌రోడ్డులో ఆర్టీసీ బస్సు బోల్తా

శ్రీశైలం ఆలయం: శ్రీశైలం ఘాట్‌రోడ్డులో ఆర్టీసీ బస్సు బోల్తాపడింది. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. వారంతా సురక్షితంగా బయటపడ్డారు. శ్రీశైలం నుంచి మార్కాపురం వెళ్తుండగా.. దోర్నాల మండలం చిన్నారుట్ల-తుమ్మలబైలు సమీపంలోని మలుపు వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు వేగాన్ని డ్రైవర్ నియంత్రించలేకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రయాణికులు సురక్షితంగా బయట పడడంతో అందరూ ఊపిరి



## సింగపూర్‌లోని అవర్ టాంపైన్స్ హబ్‌ను సందర్శించిన ఏపీ మంత్రుల బృందం

సింగపూర్: వివిధ అంశాలపై శిక్షణ కోసం సింగపూర్ వెళ్లిన ఏపీ మంత్రులు అక్కడి అవర్ టాంపైన్స్ హబ్‌ను సందర్శించారు. అక్కడి థియేటర్లు, స్విమ్మింగ్ పూల్స్, లైబ్రరీలు, మాల్స్, ఫెస్టివ్ ఆర్ట్ థియేటర్‌ను మంత్రుల బృందం పరిశీలించింది. మంత్రుల బృందంలో నారాయణ, అనిత, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, జనార్దన్‌రెడ్డి ఉన్నారు. అక్కడి ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలను సింగపూర్ అధికారులు మంత్రులకు వివరించారు.






# వాతావరణ హెచ్చరికలు గుణపాఠం కావాలి !

భగభగమండుతున్న ఎండలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత విపరీతంగా ఉంది. దీనికితోడు ఈ యేడు వర్షాలు కూడాతక్కువేనని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణ అసమతుల్యత కారణంగా ఇలా జరుగుతోంది. ఏటా హెచ్చరికలు వస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రజలకు బాధ్యత లేకుండా పోతోంది. అదేపనిగా నదుల్లో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికి వేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. బయటకు వెళితే ఎక్కడైనా చెట్టునీడ కనిపించడం లేదు. ఇకపోతే ఇప్పటికే రైతులకు ఎరువులు అందడం లేదు. నీటి పారకం తగ్గింది.వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. నీటిని సక్రమంగా వాడుకునే పద్దతులు నేటికీ అమలు కావడం లేదు. అధికంగా ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గిపోతోంది. ఒకవైపు అమెరికా యుద్ధోన్మాదం కూడా మన రైతాంగంపై పడుతోంది. మరోవైపు ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని, రుతు పవనాలూ మందగిస్తాయని భారత వాతావరణ శాఖ ఈపాటికే హెచ్చరించింది. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎల్ నినో పరిస్థితులు తలెత్తటం ఈ ఏడాది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మే, జులై నెలల మధ్య వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, అక్టోబరు వరకూ ఉండొచ్చుని అంటున్నారు. దీనివల్ల మనకు ఎక్కువ వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతు పవనాలు మందగించి, తీవ్ర వర్షాభావం ఏర్పడవచ్చు. నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, కార్యాచరణకు పూనుకోవాలి. పరిస్థితులను ముందే గమనించి వచ్చే వర్షాకాలానికి తగిన ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. సాగునీటికి అవసరమైన వర్షాలు ఎలా ఉన్నా మిగతావన్నీ ప్రభుత్వాల సన్నద్ధతతో, ముందు చూపుతో ఆధారపడి ఉన్నాయి.

2లో..

## హత్యలు వీళ్లే చేయిస్తారు.. పరామర్శ వీళ్లే చేస్తారు:

అమరావతి: ప్రజల దృష్టి మళ్లించేందుకు వైకాపా నేతలు ఎన్ని నాటకాలైనా ఆడుతారని మంత్రి పార్థసారథి విమర్శించారు. వివేకా హత్య జరిగిన తర్వాత ఎలా నటించారో అందరం చూశామన్నారు. కడప జిల్లాలో స్థిరాస్తి వ్యాపారి పెద్దదస్తగిరి హత్యపై మంత్రి పార్థసారథి మంగళగిరిలో మీడియాతో మాట్లాడారు.



2లో..

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు

## ఊతమివ్వాలి



2లో..

ఉపాధి హామీని మరింతగా విస్తరించాలి

ఎక్స్ వేదికగా జగన్ పోస్ట్

## అప్పుడు కెసిఆర్‌కు.. ఇప్పుడు రేవంత్‌కు

### ఎటిఎంలా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్

### రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ బండి విమర్శలు



కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన స్కామ్ రూ.లక్ష కోట్లా? రూ.9వేల కోట్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంలో ఒక్కరిపై అయినా ప్రభుత్వం చర్యలు తీసుకుందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్, రేవంత్ భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు.. ఇప్పుడు కాంగ్రెస్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కేంద్రానికి రేవంత్‌రెడ్డి రాసిన లేఖలో ఏముందని అడిగారు. రూ.9వేల కోట్ల అవినీతిపై దర్యాప్తు జరపాలని సీఎం రేవంత్ అంటున్నారని.. మరి లక్ష కోట్ల స్కామ్ గురించి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. రేవంత్ రాసిన లేఖలను కరపత్రాల రూపంలో ఇంటింటికీ పంచుతామన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఒక్కొక్కరూ ఒక్కోలా మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళలు ఉన్నతస్థాయికి వెళ్లాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు.

2లో..

## పోషకాహారంపై అవగాహనతోనే చిన్నారుల సమగ్ర అభివృద్ధి

### తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

ఏప్రిల్ 21

చింతపల్లి :జన సముద్రం న్యూస్ ప్రతినిధి.





చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదల కోసం తల్లిదండ్రులకు సరైన అవగాహన అవసరమని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.తీదేడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోషకాహార లోపాల కారణంగా చిన్నారుల్లో రక్తహీనత, తక్కువ బరువు, ఎదుగుదల లోపం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు.పిల్లలకు సమతుల్య పోషకాహారం అందించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ఐరన్, కాల్షియం మాత్రలు తీసుకోవడంతో పాటు, నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ పోషకాహారంపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రసన్న లక్ష్మి, టీచర్లు మద్రు వెంకటమ్మ, జూలూరి స్వప్న, రావు లక్ష్మి, జెల్ల కవితతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గోమాత క్యాలెండర్ ను ఆవిష్కరించిన చాగంటి కోటేశ్వరరావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22



కూకట్పల్లి కెపిహెచ్బి 9వ ఫేస్ శ్రీశ్రీశ్రీ విజయ గణపతి ఆలయం నందు మంగళవారం రోజున ధర్మవర్ధిని ట్రస్ట్ మరియు శ్రీశ్రీశ్రీ విజయ గణపతి దేవాలయం సంయుక్త నిర్వహణ వారి ఆధ్వర్యంలో గోవు సంబంధిత చిత్ర మాలిక తో కూడిన అపురూపమైన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా. గో ప్రాధాన్యత పై బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమము జరిగింది .ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆ కార్యక్రమంలో పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవు ప్రాధాన్యతను భావితరాలకు తెలియచెప్పేలా పెద్దలందరూ కూడా ముందుకు వెళ్లాలని. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దివ్య ప్రవచనంచే గో ప్రాధాన్యత విశిష్టతను తెలుసుకుని పునీతులు కావాలని ఆకాంక్షించారు.. కార్యక్రమంలో శాంత బయోటెక్ వరప్రసాద్, క్యాలెండర్ ఆర్టిస్ట్ రవి కిషోర్, ఆడిటర్ ఏవి రెడ్డి, పరమేశ్వరరావు మరియు దేవాలయ సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం....

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:





పినపాక మండల పరిధిలోని ఏడుళ్ల బయ్యారం గ్రామంలో నిర్మితమైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆరవ శ్రీలత తమ కొత్త గృహంలో గృహప్రవేశం నిర్వహించుకోగా, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అభినందించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ , ఎంపీడీవో , హౌసింగ్ ఏఈ , జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం , సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టకండి జోనల్ కమిషనర్ కు వినతి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22




కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం నాడు సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ని కలిసి కూకట్పల్లి నియోజకవర్గంలోని ఇటీవల కొన్ని ప్రాంతాల్లో రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటూ.. జీవనం సాగిస్తున్న నిరుపేదలను జిహెచ్ఎంసి వారు తొలగించడంతో వారు రోడ్డున పడ్డారు.. ఈ విషయాన్ని కమిషనర్ కి తెలియజేస్తూ ఎంతో కాలంగా వారు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ పూలు పళ్ళు వంటివి అమ్ముకుంటూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని.. అటువంటివారిని అర్ధాంతరంగా రోడ్డుమీద పడేసి వారి జీవనోపాధికి గండి కొట్టడం దారుణమని.. మానవీయ కోణంలో ఆలోచించి తిరిగి వారికి వ్యాపారాలు చేసుకునేటట్టు అధికారులకు సూచనలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, శ్యామల రాజు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

మొదటిపేజీ తరువాయి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ మద్దతు క్రమంగా తగ్గిపోతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామీణ ప్రజలకు కీలకంగా ఉపయోగపడేజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేస్తున్నారని

ఆరోపిస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం సమర్థవంతంగా అమలు కావడం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల చేతిలో ఖర్చు చేయగలిగే ఆదాయం పెరుగుతుందని, దాంతో గ్రామీణ మార్కెట్లలో వినియోగం పెరిగి ఆర్థిక చలనం వస్తుందని వివరించారు. ఎక్కువగా ఖర్చు చేసే వర్గాల చేతిలో డబ్బు ఉంటే గ్రామీణ ఆదాయ వినియోగం పెరుగుతుందని, అది మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని అన్నారు వైఎస్ జగన్. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంజీఎన్ఆర్ఈజీఏ అమలులో దేశవ్యాప్తంగా అగ్రగామి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. అయితే, గత రెండేళ్లుగా టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో ఈ పథకం పనితీరు తీవ్రంగా పడిపోయిందని జగన్ విమర్శించారు. లేబర్ బ్జడెట్, పని చేసిన కుటుంబాల సంఖ్య, ఖర్చు చేసిన నిధులు వంటి అన్ని అంశాల్లో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోందని ఆరోపించారు. గత రెండేళ్లలో జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్ వృద్ధి రేట్లు కూడా తగ్గాయని జగన్ తెలిపారు. ఇది ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందనే సంకేతమని అన్నారు. ప్రజల చేతిలో డబ్బు లేకపోవడంతో డిమాండ్ పడిపోతుందని, దాని ప్రభావం వ్యాపార రంగంపై కూడా పడుతోందని చెప్పారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం విఫలమవుతోందని దుయ్యబట్టారు.. అవినీతి ఆరోపణలు, సంపద కూడబెట్టాలనే అధిక ఆశలతో ప్రభుత్వం దారి తప్పుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలను పట్టించుకునే స్థితిలో ప్రభుత్వం లేదని మాజీ సీఎం జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# హత్యలు వీళ్లే చేయిస్తారు.. పరామర్శ వీళ్లే చేస్తారు:

మొదటిపేజీ తరువాయి

“2019 నుంచి 2024 వరకు అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైకాపా ఎలా తెగబడిందో చూశాం. హత్యలు వీళ్లే చేయిస్తారు.. పరామర్శ వీళ్లే చేస్తారు. ప్రజలను, పోలీసులను తప్పుదోవ పట్టించేలా కారణాలు వెతుకుతారు. పెద్ద దస్తగిరి ఎవరో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఎంపీ అవినాశ్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు అతడు. తాడేపల్లి పెద్దలకు కూడా చాలా సన్నిహితుడు. పులివెందులలో జరిగే రహస్య మంతనాల్లో దస్తగిరి ఉంటాడని కడపలో అందరూ చెబుతారు. చీకట్లో చంపేసి.. పొద్దున్నే వెళ్లి పరామర్శ నాటకాలాడుతున్నారు” అని మంత్రి ఆరోపించారు.

# అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే ఢిల్లీ వెళ్లా:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే దిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. “ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం.

ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి దిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారు” అని హరీశ్‌రావు అన్నారు.

# చర్చలు తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు: ట్రంప్

మొదటిపేజీ తరువాయి

ఇరాన్ లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఐశీఅ్శ్రీ‌ు ్‌తీబఎజూ) మరోసారి హెచ్చరికలు చేశారు. కాల్పుల విరమణను పొడిగించడం తనకు ఇష్టం లేదన్నారు. చర్చలు జరపడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదన్నారు. ఈ విరామ సమయాన్ని వినియోగించుకుని అమెరికా సైన్యం అదనపు ఆయుధ సామగ్రిని సమకూర్చుకుందన్నారు. తాను ఆదేశిస్తే ఇరాన్‌పై దాడులను తిరిగి ప్రారంభించడానికి సైన్యం సిద్ధంగా ఉందని ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. తదుపరి చర్చల్లో పురోగతి ఉంటే కాల్పుల విరమణ కొనసాగిస్తారా? అన్న ప్రశ్నకు బదులిస్తూ.. కాల్పుల విరమణను కొనసాగించాలని కోరుకోవడం లేదన్నారు. తమకు అంత సమయం కూడా లేదన్నారు. మరోవైపు కాల్పుల విరమణ గడువు మంగళవారమా? బుధవారం అర్ధరాత్రితో ముగుస్తుందా? అన్న విషయంపై స్పష్టత లేదు.

# మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు.. ఖర్గే వివరణ

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆయన క్షమాపణలు చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది .

అన్నాడీఎంకే-భాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు. ఆయనకు, భాజపాకు సమానత్వంపై విశ్వాసం లేదన్నారు. కాంగ్రెస్-డీఎంకే నేతృత్వంలోని కూటమిని మళ్లీ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మోదీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈ అవమానకర వ్యాఖ్యలపై ఖర్గే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు (మ్శ్రీశ్రీఱఅ్ఝతీయబఅ ఖ్ఝుతీస్రవ) స్పందించారు. తాను ఎప్పుడూ మోదీని ఉగ్రవాది అని అనలేదన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు.

# వాతావరణ హెచ్చరికలు గుణపాఠం కావాలి !

మొదటిపేజీ తరువాయి

ప్రతి ఏటా పాలకులు నిర్లక్ష్యం వల్ల, విత్తనాలూ, ఎరువులూ సమకూర్చక పోవటం వల్ల రైతులు నానా అగచాట్లకూ గురవుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డెక్కడం, ఆందోళనలకు దిగటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను గుర్తించి ముందుగానే మేల్కొని తగిన సన్నాహాలు చేయడం, సకాలంలో సహాయ సహకారాలు అందివ్వడం పాలకుల సంక్ష్యం కావాలి. ఏటా ఖరీఫ్ కాలం అన్నదాతకు ఆశలతో పాటు అనేక కష్టనష్టాలను కూడా మోసుకొని రావడం ప్రతి ఏటా చూస్తున్నాం. విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి తదితర అవసరాలు నలువైపుల నుంచి చుట్టుముట్టి రైతాంగానికి సమస్యలుగా పరిణమిస్తాయి. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే అయినా పాలకుల దృష్టిలోపం కారణంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. కూలీల కొరత కూడా తీవ్రంగా ఉంటోంది. జనాభా అత్యధికంగా ఉన్నా రైతులకు కూలీలు దొరకడం లేదు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోడంతో యువరైతులు వ్యవసాయం వదిలేస్తున్నారు. చిన్న కమతాల్లో కూడా ట్రాక్టరు ఆధారిత వ్యవసాయం నేడు సర్వసాధారణం అయిపోయింది. ట్రాక్టరు, మోటారు వంటి యంత్ర సాధనాలు నడవాలంటే డీజిలు చాలా అవసరం. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధ బీభత్సం చమురు దిగుమతుల పైనా, ఎరువుల తయారీకి ఉపయోగపడే ముడిసరుకు రవాణాపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో పాటు రష్యా, ఇరాన్‌ల నుంచి మన దేశ చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించటం సమస్యగా మారింది. సాధారణ పరిస్థితుల్లోనే మన రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సకాలంలో పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇప్పుడున్న ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూనుకుంటే తప్ప- అవసరమైన ఎరువులు, రుణాలు వంటివి సకాలంలో సమాకూరవు. ఇప్పటికే పశ్చిమాసియాలో నెలకొని

ఉన్న యుద్ధ వాతావరణంలో రైతాంగానికి ఎంతో నష్టం తెచ్చి పెడుతోంది. రొయ్యలు, బియ్యం, పండ్లు, పూలు వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు.

సాగుకు అవసరమైన పరిస్థితులను కల్పించాలి. వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలకు అనుగుణంగా ఎక్కడ ఏ పంట వేయాలో వ్యవసాయ శాఖ ద్వారా మార్గనిర్దేశనం చేయాలి. పరిస్థితులకు తగినట్టుగా వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించాలి. అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు ఏర్పాటు చేయాలి. ప్రత్యేక నిధులు కేటాయించి, ఏ ప్రాంతంలో రైతులకు ఏది అవసరమో అది వెనువెంటనే అందించే సన్నద్ధత, యంత్రాంగ ఏర్పాటూ ఉండాలి. ప్రపంచ పరిస్థితుల్లోనూ, ప్రకృతిలోనూ ప్రతికూలతలు పొటమరిస్తున్న వేళ పాలకులు ముందుచూపుతో సాగాలి. ఇకపోత తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఈ వేసవిలో సమస్య తీవ్రత కనిపిస్తోంది. తెలంగాణ, ఎపిల్లో ఎప్పటికప్పుడు సమస్యలను ఆకళింపు చేసుకుని సాగాలి. ఈ రెండు నెలల పాటు తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది.


# తమిళ భవిష్యత్ కోసం ఎన్డిఎకు ఓటేయండి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..’తమిళనాడుకు గొప్ప చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉంది. ఒకప్పుడు చెన్నై ప్రధాన కేంద్రంగా సినీ పరిశ్రమ, ఉద్యోగ అవకాశాలు విస్తారంగా ఉండేవి. నా వివాహం కూడా ఇక్కడే జరిగింది. ఈ నగరంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఏపీజే అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్, అన్నాదురై వంటి మహానుభావులు తమిళనాడులో జన్మించారు. దేశానికి గొప్ప మేధావులను ఈ రాష్ట్రం అందించింది. కానీ, ప్రస్తుతం చెన్నైలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దెబ్బతింది. మహిళలపై నేరాలు సుమారు 59 శాతం మేర పెరిగాయి. కస్టోడియల్ డెత్ కేసులూ పెరిగాయి. నకిలీ మద్యం ఘటనలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. చెన్నై ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెద్దగా మార్పు కనిపించడం లేదు. 1995 నుంచి చాలా రోడ్లు అలానే ఉన్నాయి. వర్షాలు పడితే నగరంలో రోడ్లు మునిగిపోతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. ?తమిళనాడుకు కేంద్రం నుంచి సమృద్ధిగా నిధులు వచ్చాయి. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌కు ఎంజీ రామచంద్రన్ పేరు పెట్టింది కేంద్ర ప్రభుత్వమే. ?హైస్పీడ్ రైలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతాయి. ప్రకాశవంతమైన భవిష్యత్, మంచి ఉద్యోగ అవకాశాలు కావాలంటే ప్రజలు ఈసారి జాగ్రత్తగా, తెలివిగా ఓటు వేయాలి. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర సమన్వయం ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. కేవలం రాజకీయ కారణాలతో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వెళ్లకూడదు. రాజకీయ లాభాల కోసం రాష్ట్రానికి నష్టం చేయడం సరైంది కాదు. అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రధాని మోదీకి సహకరించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. పార్లమెంట్‌లో డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను కాంగ్రెస్, డీఎంకే పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు రావాల్సిన ప్రాతినిధ్యాన్ని అడ్డుకుని ద్రోహం చేశాయి. దక్షిణాది రాష్ట్రాలకు లెక్కల ప్రకారం సీట్లు తగ్గుతాయని ప్రచారం జరుగుతోంది. కానీ వాస్తవానికి సీట్లు పెరుగుతాయి. బిల్లులో స్పష్టంగా సీట్ల పెంపు గురించి పేర్కొన్నారు. తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లు ఉండగా.. 59కి పెరిగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనూ పార్లమెంట్ సీట్లు పెరుగుతాయి. డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు. సమతుల్యమైన ఫార్ములాతోనే సీట్ల పునర్విభజన జరుగుతుంది. కానీ ప్రస్తుత జనగణన ఆధారంగా చూస్తే దక్షిణాది రాష్ట్రాలు వెనుకపడే ప్రమాదం ఉంది. ఆర్థిక సంస్కరణల వల్లే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయి. పర్ క్యాపిటా ఆదాయం గణనీయంగా పెరిగింది. నేను కూడా ద్రవిడ వ్యక్తినే. దక్షిణాది అభివృద్ధి పట్ల నాకు ప్రత్యేక దృష్టి ఉంది. ??ముందుచూపు ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ. దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే విజనరీ లీడర్ మోదీ. ఈసారి ఎన్నికల్లో ఎన్డీయేకే మద్దతు తెలుపుదాం’ అని చెప్పుకొచ్చారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రం ఉదారంగా నిధులు ఇస్తున్నప్పుడు వినియోగించుకోవాలి కదా. సంక్షేమ కార్యక్రమాల కోసం చెన్నైకి కేంద్రం రూ.14 లక్షల కోట్లు ఇచ్చింది. కేంద్ర నిధులను దారి మళ్లించడం సమంజసమా అని చంద్రబాబు ప్రశ్నించారు.

# అప్పుడు కెసిఆర్‌కు.. ఇప్పుడు రేవంత్‌కు

మొదటిపేజీ తరువాయి



ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీకి పదవులు ఇస్తే మొత్తం మహిళలకు పదవులు వచ్చినట్టు భావిస్తున్నారన్నారు. విపక్షాల కుటుంబాల్లోని మహిళలకు పదవులు వస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగితే.. సీఎం రేవంత్ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్లేస్‌లో కూర్చోవాలని రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారంటూ కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. మహిళా బిల్లు వీగిపోవడానికి స్టాలిన్, రేవంత్ రెడ్డినే కారణమని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ కలవవని.. కలిసి పోటీ చేయమని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# మాజీ చైర్మన్ చొరవతో రక్షించబడిన 50 లక్షల రూపాయల విలువచేసే శ్రీ కుసుమ హరినాథ్ బాబా వారి విలువైన స్థలం.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

దివ్య క్షేత్రం భద్రాచలం రామాలయానికి దక్షిణంగా ఉన్న శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవస్థానమునకు భద్రాచలం పట్టణంలో కోట్లాది రూపాయలు విలువచేసే భూములు ఉన్నాయి. ఈ భూములు ఇంటి స్థలాలకు ఉపయోగించే కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు. ఈ దేవస్థానానికి 2017 లో నామినేట్ అయిన ధర్మకర్తల మండలి వారు. భద్రాచలం పట్టణంలో ఏ ఏ ప్రదేశాలలో హరినాథ్ బాబా దేవాలయ భూములు ఆక్రమణకు గురిఅయ్యిఉన్నాయో గుర్తించి, అక్కడ ఇండ్లు నిర్మించుకున్న సుమారు 53 మందికి నోటీసులు కూడా జారీ చేయడం జరిగింది. అలాగే భద్రాచలంలో ఓల్డ్ ఎల్ఐసి ఆఫీస్ సమీపంలో డాక్టర్ సుబ్బరాజు హాస్పటల్ ప్రక్కన ఉన్న 50 లక్షల రూపాయలకు పైగా విలువచేసే సుమారు 5 సెంట్ల స్థలాన్ని ఆక్రమణ నుండి రక్షించి దేవస్థానం స్థలం ఆక్రమించిన వారు శిక్షార్హులు అవుతారని బోర్డు



పెట్టించడం కూడా జరిగింది. అలాగే గోళ్లగట్ట రోడ్లో ఆక్రమణకు గురై 53 ఇండ్లు నిర్మించుకున్న ప్రాంతంలో కూడా హెచ్చరిక బోర్డులు గత ట్రస్ట్ బోర్డు వారు ఏర్పాటు చేశారు. 2017లో ఏర్పాటైన ట్రస్ట్ బోర్డు కాలపరిమితి కేవలం ఒక సంవత్సరం కావడం వల్ల కాలపరిమితి పూర్తి కావడంతో పట్టించుకునే నాధుడు లేక, అధికారులకు ఇంట్రెస్ట్ లేకపోవడం వల్ల, 53 ఇండ్లు నిర్మించుకున్నఆ ప్రదేశం హరినాథ్ బాబా దేవస్థానానికి చెందుతుందని ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చినప్పటికీ అక్రమంగా ఇల్లు నిర్మించుకున్న వారి వద్ద నుండి నేటికీ సొమ్ములు వసూలు చేయకపోవడం తో భక్తులు ఆవేదన చెందుతున్నారు. డాక్టర్ సుబ్బరాజు హాస్పటల్ ప్రక్కన ఉన్న 50 లక్షల రూపాయలకు పైగావిలువైన స్థలం ఆక్రమణకు గురవుతుంటే దేవాలయ అధికారులు పట్టించుకోకపోవడంతో 2017లో చైర్మన్గా ఆ స్థలాన్ని కాపాడిన అప్పటి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్. మీడియా ద్వారా ఖండిస్తూ, ఆ విషయాన్ని కుసుమ హరినాథ్ బాబా ఆలయ ఈవో కు కూడా ప్రత్యక్షంగా కలసి ఈ స్థలం దేవస్థానం కు చెందినది అని గట్టిగా వాదించడం వల్ల, ఆ స్థలం వద్ద మళ్లీ హెచ్చరిక బోర్డు పెట్టించడంతో 50 లక్షలకు పైగా విలువ చేసే స్థలం ఆక్రమణకు గురి కాకుండా మిగిలింది.

ఇది ఇలా ఉండగా కూనవరం రోడ్లో ఆరు 6 ఎకరాల దేవాలయం భూమి పై ఎల్ టి ఆర్ కేసు నమోదై ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భూమి విలువ సుమారు ఐదు 5 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా, భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ వెనుక ఉన్న పిల్లల పార్కు, మరియుసమీపంలోని ఆక్రమణ ద్వారా కట్టుకున్న ఇండ్లు శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవస్థానానికి చెందిన వని, ఈ విషయంలో కూడా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు (కమిషనర్) జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకున్నట్లయితే, హరినాథ్ బాబా దేవస్థానానికి కోట్ల రూపాయలు ఆదాయంగా వచ్చే అవకాశం ఉన్నదని భక్తులు తెలియ చేస్తున్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు....





**- సాంప్రదాయ పంటలు తగ్గించి కూరగాయల వైపు దృష్టి సారించాలి....**

**- కూరగాయల పంటలకు సబ్సిడీలు అందిస్తున్న ప్రభుత్వం....**

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్...**

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21(జనసముద్రం న్యూస్):-**

సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు పొందవచ్చునని, రైతులు సాంప్రదాయ పంటల నుండి లాభసాటి కూరగాయల సాగు వైపు మళ్లడం ద్వారా ఆర్థికాభివృద్ధి చెందుతారనిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సాంప్రదాయ పంటలు తగ్గించి కూరగాయల వైపు దృష్టి సారించాలని కోరారు. కూరగాయల పంటలకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తుందన్నారు.

మంగళవారం టేక్మాల్ మండలం చంద్రు తండాలో కలెక్టర్ పర్యటించారు . 256 మంది రైతులు పండిస్తున్న లాభసాటి కూరగాయల

సాగును పరిశీలించి. రైతులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తారని రైతే దేశానికి వెన్నుముక అనే నినాదానికి నిదర్శనంగా చంద్రు తండా నిలుస్తుంది అన్నారు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతూ లాభసాటి కూరగాయల పెంపకంతో కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. టమాటా, కాకర, చిక్కుడు, సొరకాయ సేంద్రీయ ఎరువులతోపెంచడంతోపాటు, తోటలు కూడా ఎంతోఆరోగ్యవంతంగా పెరగడం నాణ్యత గల కూరగాయలు రైతులే స్వయంగా మార్కెట్కు తీసుకుని వెళ్లి వ్యాపారం నిర్వహించుకుని లాభాలు పొందుతున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రూపంలో స్ప్రింక్లర్స్ అందించడం జరిగిందని అదేవిధంగా వ్యవసాయ అధికారులు రైతులకు కూరగాయల సాగుకు సంబంధించిన మెలకువలు అందించడం ద్వారా ఆర్థిక చేయూత కలుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.వ్యవసాయ రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా అడుగులు వేస్తూ, సంప్రదాయ మూస పద్ధతులకు స్వస్తి పలుకుతున్న రైతులు ఇప్పుడు లాభాల బాట పడుతున్నారని,ఎంతోమంది రైతులు సాగును లాభసాటి వ్యాపారంగామలుచుకుంటున్నారని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పంటలను పండించే విధంగా అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సర్పంచి స్రవంతి సర్దార్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈఓ వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమర్ హై శాంతన్నా.....

**- శాంతన్న చేసిన సేవలు మరువలేనివి....**

**- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 21( జనసముద్రం న్యూస్):-**

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి జిల్లాకు చెందిన బహుజన సమాజ్ పార్టీ శాంతి కుమార్ అన్నగారు ఈరోజు మరణించడం ఉమ్మడి జిల్లా బహుజన సమాజ్ పార్టీకి తీరని లోటుగా మిగిలింది. ఆయన చేసిన సేవలు జీవితం మొత్తం బహుజన వాదానికి మహనీయుడిగా నిలిచి తన సేవలను 40 సంవత్సరాలుగా బహుజన సమాధి పార్టీకి అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు శాంతి కుమార్ అన్నగారని కొనియాడారు. తన పాటతో, మాటతో ప్రజల్లో చైతన్యం నింపిన నాయకుడు, గాయకుడు, నిక్కసైన బహుజన కార్యకర్తగా



పోరాటం చేసిన శాంతన్న ఈరోజు మన మధ్యన లేకపోవడం ఉమ్మడి జిల్లాకే తీరని లోటని భావించవచ్చు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేస్తూ, బహుజన రాజ్య స్థాపన కోసం తన చివరి శ్వాస వరకు శ్రమించి నిస్వార్థ నాయకుడు శాంతన్న ఆయన మరణం బాధాకరమని వివిధ పార్టీల నాయకులు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.......

**- శాంతన్నకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు......**

శాంతన్న మరణ వార్త వినగానే ఆయన స్వగృహానికి



వెళ్లి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ సుహాసిని రెడ్డి ఆయన పార్థిక మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ శాంతి కుమార్ చేసిన సేవలను గుర్తుచేస్తూ ఆయన ప్రజల కోసం ఎంతో పోరాటం చేసిన వ్యక్తిగా, బహుజన సమాజ్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన శాంతి కుమార్ అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవీందర్, నాగులపల్లి సర్పంచ్ సుమతి శివకుమార్, లింగం, మోహన్ దాస్ , సాయి చరణ్ గౌడ్, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21**

మహబూబాబాద్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో, 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారు మంగళవారం గూడూరు మండలం దామరవంచ గ్రామంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాది చెన్న మల్లా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే చట్టాల పట్ల అవగాహన ఉండాలని, ముఖ్యంగా పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, బాలకార్మిక నిషేధం మరియు నియంత్రణ చట్టాలపై అవగాహన ఉండటం వలన ఆత్మవిశ్వాసం పెరుగుతుందంన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకుని విద్యా రంగంలో రాణించాలని కోరారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, శారీరక దృఢత్వం మరియు మానసిక ఉల్లాసం కోసం క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని, క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం జిల్లా ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు, విద్యార్థులకు చేరువ చేయడమే ఈ ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వేసవి శిబిరాల్లో కబడ్డీ శిక్షణ పొందుతున్న విద్యార్థుల తో భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, వైస్ ప్రిన్సిపాల్ బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గోదావరి కరకట్ట ప్రదేశాలలో ప్రకృతి వనం ఏర్పాటుకు మార్గంసుగమంఅయిం ది భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున ఉన్న దశాబ్దాల నాటి పురాతన చెత్త డంప్ సైటును ఐటీడీఏ పీవో బి రాహుల్ మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పనిచేసిన సమయంలో ఆయన మద్దతుతో సబ్ డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ సమగ్ర గ్రీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించడంతో గోదావరి కరకట్ట ప్రదేశాలలో ప్రకృతి వనం ఏర్పాటుకు మార్గం సుమగమైనదని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు.

మంగళవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి గత సంవత్సరం గోదావరి గోదావరి కరకట్ట ప్రదేశాలలో చేపట్టిన కార్యక్రమాల గురించి ఆయన పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2025 మరియు ఫిబ్రవరి 2026 మాసంలో ప్లాస్టిక్ వ్యర్థాలను 100 కిలోల వరకు తొలగించడం జరిగిందని అలాగే అక్టోబర్ 2025లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఐదు ఎకరాలలో పదివేల యూకలిప్టస్ మొక్కలు గ్రామపంచాయతీ సహకారంతో నాటించి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం జరిగిందని అన్నారు. నవంబర్, డిసెంబర్ 2025 మాసములో దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేయడానికి భారీ యంత్రాలను మోహరించి, ఇసుక



ఎక్స్ వెయిటర్ లారీలు వ్యర్థాలను గ్రామ పద్ధతిలో తొలగించడం జరిగిందని అన్నారు. క్లియర్ చేసిన భూమిని గ్రైండింగ్ చేసి ప్లాంటేషన్ కోసం సిద్ధం చేసి భద్రాచలం జిపి ద్వారా బయో రీమిడేయేషన్ ప్రయత్నంగా పదివేల యూకలిప్టస్ మొక్కలు నాటి గ్రామపంచాయతీ భద్రాచలం ద్వారా క్రమం తప్పకుండా వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారని అన్నారు. గోదావరి ఒడ్డున ఉన్న గ్రీన్ జోన్ క్లైమ్ చేసిన వ్యర్థాల డంపింగ్ యార్డ్ నుండి కనిపించే రూపాంతరం రాబోయే రెండు మూడు సంవత్సరాలలో గోదావరి నది తీర ప్రాంతం యొక్క పర్యావరణ ఆరోగ్యాన్ని గణనీయంగా పెంచుతుందని ప్రాంతాన్ని మరింత శుభ్రపరచడం మరియు పునర్ధరించడంలో మంచి పురోగతి సాధిస్తుందని అన్నారు. దీని ప్రభావం వలన దశాబ్దాల నాటి చెత్త డంపింగ్ స్థలం గోదావరి పొడవున మంచి గ్రీన్ జోన్ గా రూపాంతరం చెంది పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరిస్తుందని దీంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజానీకానికి ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. సారపాక భద్రాచలం వంతెన జాతీయ



రహదారి అధికారులతో నిరంతర సమన్వయం ఫలితంగా 2026 మార్చ్ లో సారపాక భద్రాచలం వంతెన పై వీధిలైట్లు ఏర్పాటు చేయబడ్డాయని దీర్ఘకాలంగా ఉన్న ప్రజా భద్రత సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు. సి ఎస్ ఆర్ కార్యకలాపాల కింద ఐటీసీతో సమన్వయం చేసుకొని వంతెనకు రెండు వైపుల నుండి అప్రోచ్ రోడ్ల మధ్యస్థం పొడవునా పూల పెంపకం మరియు గ్రీన్ కవర్ పెంపుదల చేపట్టిందని, మార్చి 2026 లో పూర్తయిందని, దీని ఫలితంగా సౌందర్యం మరియు ఆకుపచ్చ కవర్ గనియంగా మెరుగుపడిందని అన్నారు.

బ్రిడ్జి ఇకె


ఇల్యూమీనేషన్ ద్వారా మెరుగైన రహదారి భద్రత, కీలకమైన ధమనుల రోడ్ల వెంట సౌందర్యం మరియు గ్రీన్ కవర్ తో గణనీయమైన మెరుగుదల, పరిపాలన మరియు కార్పొరేట్ సిఎస్ఆర్ మధ్య సమర్థవంత మైన సమన్వయం ద్వారా సాధించబడిందని ఆయన అన్నారు.

# దివ్య క్షేత్రం భద్రాద్రిలోజగద్గురు ఆదిశంకరాచార్య స్వామివారి జయంతి



**జన సముద్రం న్యూస్ఏప్రిల్ 21 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

వైశాఖ శుద్ధ పంచమి జయ వారంజగద్గురు ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు భక్తిశ్రద్ధలతో శంకర జయంతి నిర్వహించారు.భారత సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడే విధంగా




భారతీయులకు సన్మార్గాన్ని చూపించి హైందవ సాంప్రదాయాలను పూజలందుకునే విధంగా రూపొందించిన జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారికి భక్తి పూర్వక నమోవాకములు సమర్పిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వఝుల. రవికుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పురోహితులు అశోక్ కుమార్ శర్మ, రాయప్రోలు. సత్య ప్రసాద్ శర్మ, ఎం. వేణుగోపాలాచార్యులు, కంజర్ల, విజయ్ కుమార్ ఆచార్య, ఆర్ వి శ్రీనివాస్ శర్మ, నరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం, వడపప్పు, పానకం పంపిణీ చేశారు జగద్గురు శంకరాచార్య స్వామి వారి శుభాశీస్సులతో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని పౌరోహితులు ఆశీస్సులు తెలిపారు. సర్వేజనా సుఖినోభవంతు.

# బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి....

**- తెలంగాణ రాష్ట్ర జన గణన డైరెక్టర్ భారతి హోలీకెరీ.....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 21( జన సముద్రం న్యూస్):-**

జనగణన - 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జనగణ డైరెక్టర్ భారతి హోలీకెరీ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జనగణ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.

జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు



జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు. ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు.ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు,



నీటి బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఈ నెల 26 వ తేదీన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా చేసుకోవాలని ఆదేశించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా ప్రతిమా సింగ్ , మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజ్, రెడ్డి ,ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21**

ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు.



ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం ప్రారంభించారు ధాన్యం కుప్పలు తేమ శాతం పరిశీలించారు

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారుకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ షేక్ సబేరా బేగం తహసీల్దార్ సుజాత తదితరులు ఉన్నారు

## స్పష్టమైన ప్రణాళికతో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలి

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్:21 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**

ఉబ్బనపల్లి ప్రసాద్ విద్యా సంవత్సరం జరిగిన ప్రగతిని సమీక్షించుకొని స్పష్టమైన ప్రణాళికతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి అన్నారు జిల్లా విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు తో మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జరిగిన సంవత్సరాంత సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం లో జరిగిన ప్రగతిని లోటుపాట్లను సమీక్షించుకొని వచ్చే విద్యా సంవత్సరం ఉన్నతమైన ఫలితాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు విద్యాశాఖలో జరిగే వివిధ కార్యక్రమాలైన పాఠశాల వారి విద్యార్థుల నమోదు మూతబడిన పాఠశాలను తిరిగి తెరిపించడం అదేవిధంగా గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి నమోదులో మార్పు పిల్లల ఆధార్ అపార్ పరిస్థితి ప్రతి పాఠశాల యొక్క మౌలిక వసతుల లభ్యత





మొదలగు అంశాలపై ప్రస్తుత స్థితిని తెలియజేస్తూ వచ్చే విద్యా సంవత్సరానికి ఎటువంటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని పని చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు అదేవిధంగా పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న మరమ్మతులు నిర్మాణ పనులపై కూడా ఆయా ఇంజనీరింగ్ అధికారులు మండల విద్యాశాఖ అధికారులతో కలిపి సమీక్ష చేశారు ఈ సంవత్సరం ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాలలను సందర్శించిన వివరాలు మొదలగు వాటిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి చూపించి ఈ సంవత్సరం ఫలితాలను బేరీజు వేసుకొని వచ్చే సంవత్సరం 100% ఫలితాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు పిల్లలు వేసవి సెలవులలో అభ్యసన ప్రక్రియకు దూరం కాకుండా ఉండటానికి వారికి 45 రోజులు పాటు ఎటువంటి రాత పనిని ఇవ్వాలో దిశా నిర్దేశం చేస్తూ పిల్లలందరూ ఈ రాత పనిలో నిమగ్నం అయ్యే విధముగా ఉపాధ్యాయులు కృషి చేయాలని దానికై ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థుల్లో అభ్యసన లోపం లేకుండా చూడాలని కోరారు వివిధ మండలాల్లో భవిత భవనాల నిర్మాణం లో జరుగుతున్న జాప్యాన్ని నివారించి పాఠశాలలు పునః ప్రారంభం నాటికి పిల్లలకి అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజశేఖర్ సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎస్ కే సైదులు ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్ బాలిక విద్యా కోఆర్డినేటర్ జే అన్నామని జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

## బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 21.**

తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పినపాక మండలం ,మినీ గురుకుల బాలికల విద్యాలయం, ఐలాపురంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్.ఎం. శకుంతల తెలిపారు.ఒకటవ తరగతిలో ప్రవేశాలతో పాటు ఐదవ తరగతిలో మిగిలిన బ్యాక్లాగ్ సీట్ల భర్తీకి అర్హత కలిగిన స్థానిక గిరిజన విద్యార్థినుల నుండి దరఖాస్తులు స్వీకరించబడనున్నాయి.పినపాక మండలానికి చెందిన స్థానిక విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, స్థానిక విద్యార్థులు అందుబాటులో లేనిచో సమీప మండలాల విద్యార్థులకు రెండవ ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు.దరఖాస్తులు21-04-2026 నుండి 07-05-2026 వరకుమినీ గురుకుల బాలికల విద్యాలయం లో అందజేయాలని కోరారు.రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,అభ్యర్థి సంతకం,ఆధార్ కార్డు,పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం,మొబైల్ నంబర్ తప్పనిసరి అని తెలిపారు.ప్రవేశాల ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో సీబీఎస్ఈ సిలబస్ ప్రకారం విద్యాబోధన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే పాయం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 21.**

పినపాక మండలంలోని ఏడుళ్ల బయ్యారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ఆరవ శ్రీలత తన కొత్త గృహంలో గృహప్రవేశం నిర్వహించుకోగా, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అభినందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందని పేర్కొన్నారు.

అనంతరం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కంది తిరుపతిరెడ్డి రిటర్మెంట్ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ, కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, స్థానిక సర్పంచ్ వాగబోయిన చంద్రావు , భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, పినపాక సర్పంచ్ అలివేలు,వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు, స్థానిక ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు వినాయక నగర్‌లో సేవా కార్యక్రమాలు

**కాంగ్రెస్ బలోపేతంపై పిట్టల నాగరాజు వ్యాఖ్యలు**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ । ఏప్రిల్ 21**

ఈరోజు ఉదయం వినాయక నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భాయమ్మ అనే వృద్ధురాలు ఆరోగ్య సమస్యల కారణంగా నడవలేని పరిస్థితిలో ఉండడంతో, ఆమెకు వాకింగ్ స్టాండ్‌తో పాటు రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.అనంతరం వినాయక నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగుల సౌకర్యాలపై విచారణ జరిపారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలపై సమాచారం సేకరించి, అవసరమైన సూచనలు చేశారు.తదుపరి, వినాయక నగర్‌కు చెందిన సీనియర్ నాయకురాలు మంజుల ను కలిసి



ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మరియు మైనంపల్లి హనుమంత రావు వారి అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వినాయక నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ మరియు ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ, మైనంపల్లి హనుమంత రావు గారి అండదండలతో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతోందని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పార్టీపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతోందన్నారు.ప్రజలకు అండగా నిలబడటం కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యమని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మైనంపల్లి హనుమంత రావు వారి నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట గడ్డ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం చేయించిన

**•సర్పంచ్ కాయం వరలక్ష్మి ఉప సర్పంచ్ మేడ శ్రీనివాస్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొటగడ్డ గ్రామపంచాయతీ లోని అంగన్వాడీ సెంటర్ 1 లో సర్పంచ్ కాయం వరలక్ష్మి ఉప సర్పంచ్ మేడ శీను చెతుల మీదుగా అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది ఈ వేడుకలో భాగం గా అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి ఉపసర్పంచ్ శ్రీను , అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ పాలకవర్గం గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## విద్యతోపాటు సామాజిక అంశాల్లో అవగాహన కలిగి ఉండాలి,

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21**

మహబూబాబాద్ జిల్లా,లో విద్యతోపాటు సామాజిక అంశాలపై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ స్నేహ శబరిష్ సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయిన నేపథ్యంలో రెండవ రోజు మహాత్మ జ్యోతిరావు పూలే, పత్తిపాక లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని స్టోర్ గది కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు, ఈ రోజు కిచెన్ క్లీనింగ్, సానిటేషన్, హెల్త్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, పరిసరాల పరిశుభ్రత, హెల్మెట్ సీట్ బెల్ట్ రోడ్డు భద్రత, డ్రగ్స్ నివారణ తదితర అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. సంక్షేమ పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రతిభను సృజనాత్మకతలను వెలికి తీయడం మానసికంగా,



శారీరకంగా దృఢంగా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు వివిధ సబ్జెక్టులలో జ్ఞానాన్ని మరియు శీఘ్ర ఆలోచనా విధానాన్ని పరీక్షించడం కోసం క్విజ్ పోటీలు, బాలల హక్కుల, కార్యక్రమాలు, బాలల హక్కులు, విద్య మరియు ఆరోగ్య అవగాహనపై వీధి నాటకాలు, సామాజిక న్యాయం, విద్య మరియు పర్యావరణం - ఆంగ్లంలో మరియు తెలుగులో చర్చ ప్రసంగాలు సామాజిక న్యాయ, ప్రకృతి మరియు సంస్కృతి అంశాలపై సృజనాత్మక వ్యక్తీకరణ పై డ్రాయింగ్, పెయింటింగ్ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించారు.కేవలం విద్య ద్వారానే క్రమశిక్షణ ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పట్టుదల ఏకాగ్రత తో విద్యను అభ్యసించాలని, అలాగే శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు, అందుకోసం క్రమం తప్పకుండా వ్యాయామం సమయానుకూలంగా పుస్తకాలు చదవాలన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలను సన్మానించి ప్రశంసా పత్రాలను అందించారు. రోడ్డు భద్రత, డ్రగ్స్ నివారణ సామాజిక అంశాలపై నిర్వహించిన వ్యాసరచన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారిని అభినందించారు. ప్రభుత్వం అన్ని విద్యాసంస్థలలో కామన్ డైట్ మెనూ ప్రవేశపెట్టి పిల్లలందరికీ రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడం ద్వారా మంచి ఆరోగ్యంగా ఉంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు విద్యను అభ్యసించడం కోసం సంబంధిత విద్య సిబ్బంది ఏర్పాట్లు చేయాలని అన్నారు. పిల్లలకు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది కి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి, అట్టి నివేదికలను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జెడ్పీ సీఈఓ పురుషోత్తం, కళాశాల

## పంచాయతీ సెక్రటరీలు విధులు సక్రమంగా నిర్వహించాలి: డీపీవో సుధీర్ కుమార్.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 21.**

గ్రామపంచాయతీలలో సెక్రటరీలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) సుధీర్ కుమార్ ఆదేశించారు.

మంగళవారం ఆయన పినపాక మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో రమాదేవి అనే మహిళ తన దుకాణం విషయంలో నష్టపోయానని చేసిన ఫిర్యాదుపై విచారణ నిర్వహించినట్లు తెలిపారు. అయితే ఆ విచారణకు దరఖాస్తుదారులు పూర్తిగా సహకరించలేదని ఆయన పేర్కొన్నారు. సీతంపేట, భూపాలపట్నం గ్రామపంచాయతీలను పరిశీలించి, అభివృద్ధి పనులు, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు,



గ్రామపంచాయతీ సెక్రటరీలు ఖాజా హుస్సేన్, తరుణ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## భువనేశ్వరి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21**

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 9వ వార్డు శనిగాపురంలో భువనేశ్వరి వారిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు పెద్దపీట వేసిందని అంతేకాకుండా రైతులు పండించిన వారి దాన్యం పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ని కూడా ఇస్తుందని రైతు భరోసా



నిధులు కూడా ఇస్తుందని అంతేకాకుండా రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు కేంద్రనికి తీసుకురావాలని ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకే అమ్ముకోవాలని. అలాకాకుండా దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ , శనిగాపురం మాజీ కౌన్సిలర్ హరి నాయక్ మాజీ కౌన్సిలర్ ,గుగులోత్ శ్రీను, కాంగ్రెస్ పార్టీ పట్టణ కౌన్సిలర్లు, సాల్వాయి దిలీప్, గాడి పెల్లి చరణ్ వ్యవసాయ శాఖ అధికారి ఏఈ వెంట మార్క్ ఫెడ్ అధికారులు, పిఎసిఎస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## అంగన్వాడీ సేవలను మరింత మెరుగుపరచాలి: సర్పంచ్ వెంకటయ్య

**ఏప్రిల్ 21 చింతపల్లి : జన సముద్రం న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలో అంగన్వాడీ సేవలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య అన్నారు.గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను మరింత బలోపేతం చేయడానికి గ్రామస్థులు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుగుణ, అంగన్వాడీ టీచర్లు ప్రభావతి, స్వప్న, పారిజాత, పోలేపల్లి నరేష్‌తో పాటు మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ లక్ష్యం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 21,2026:**

పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం, కృషి చేస్తుందని భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి రవి, మాట్లాడుతూ రెండు రోజుల క్రితం భీమారం



మండల కేంద్రంలో జరిగిన గొడవతో కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గూండా రాజకీయాలు చేస్తున్నదని విమర్శించడం మానుకోవాలని, చెన్నూరు నియోజకవర్గం లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, కోట్లాది రూపాయలతో అభివృద్ధి, కార్యక్రమాలను చేపడుతున్నట్టు, రాజకీయ కక్ష సాధింపు అనేది వారి రాజకీయ చరిత్రలో లేదని, ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే వారి యొక్క లక్ష్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల శ్రీనివాస్, ఉప్క మల్ల పున్నం చంద్, గుండు తిరుపతి, భూక్య లక్ష్మణ్, ఉప్క మల్ల, శ్రీనివాస్, సర్పంచులు, చేగొండ కుమార్, యూత్ కాంగ్రెస్ భూక్య రాజ్ కుమార్, ఆకుదారి వీరయ్య, మడే మల్లేష్, పర్తి రెడ్డి మహేశ్వర్ రెడ్డి, దాసరి శ్రావణ్, అన్నమొల్ల, అశోక్, చెడంకా తిరుపతి, భోగే శ్రీనివాస్, దాసరి ప్రకాష్, ఫక్రుద్దీన్, ముంజం శ్రావణ్, పాల్గొన్నారు

## అభిమాని కోసం కదిలిన నేత



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 21**

ఆవురుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ యాదవ్ గారి వీరాభిమాని నేడు కిమ్స్ హాస్పిటల్ లో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స కోసం వెళ్ళిన విషయం తెలుసుకున్న కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ జైపాల్ యాదవ్ గారు పరామర్శించి కిమ్స్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ భాస్కర్ రావు గారితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న హరీష్ రావు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22**

కూకట్పల్లి కెపిహెచ్బి పరిధిలో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ , మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి కెపిహెచ్బి డివిజన్ శ్రీల పార్క్ వద్ద మంగళవారం రోజున వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందు జరుగుతున్నటువంటి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వేద పండితులు వారికి ఆశీర్వాదం అందించారు. అనంతరం ఎం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కలసి



6వ ఫేస్ లోని శివాలయం మరియు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ సీనియర్ నాయకులు శ్యామల రాజు మరియు ఆలయ కమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి.

- సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు.
- జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**






జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో మంగళవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలు నందు అధికారులతో సమావేశమయ్యారు.ముందుగా విధులు నందు ఉత్తమ ప్రతిభను కనబరిచి రివార్డులను అందుకున్న పోలీస్ అధికారులను,సిబ్బందిని అభినందించారు.అదే విధంగా పలు కేసులలో సమగ్ర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు.అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు.వేసవి కాలం సెలవుల దృష్ట్యా దొంగతనాలు జరగకుండా గస్తిని పెంచి పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.షీ టీమ్స్,భరోసా కేంద్రాల ఆవశ్యకత గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి భాధిత మహిళలకు అండగా ఉండాలని ట్వలిపారు.ఈ సమావేశంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బీ సీఐ సర్వయ్య ,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రాము,ఏవో మంజ్యా నాయక్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు,





**పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 21, 2026:**

ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం.పి. కార్యాలయంలో ఏర్పాటుచేసన ప్రజా వేదిక కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, డి.సి.సి. అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి లతో కలిసి అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం ఇతర సమస్యలపై తెలియజేసినట్లయితే అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా 75 లక్షల మంది రైతుల కొరకు 6 వేల కోట్ల రూపాయలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, రైతు సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. రైతు అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రైతుల వెన్నంటే ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రాణించేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం అమృత్ భారత్ పథకంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజా పాలనలో పది సంవత్సరాల లో జరగని అభివృద్ధి రెండున్నర సంవత్సరాల కాలంలో జరిగిందని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనుల కొరకు నిధులు కేటాయించి క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా అమృత భారత్ పథకంలో 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసే విధంగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, రైల్వే శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ...

- రైతులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలి.
- జిల్లా కలెక్టర్ అంకిత్.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ బూర్గంపహాడ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, విద్యా కార్యక్రమాల అమలు, పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారుపాఠశాలలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్, డ్రాయింగ్ పోటీలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని , మరింత విస్తృతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు తదితర సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సదుపాయాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పాఠశాల కిచెన్ షెడ్‌ను పరిశీలించి, మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తాజా కూరగాయల వినియోగం, ఆహార తయారీ, వడ్డింపులో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అలాగే పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలపై కూడా ఆరా తీశారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు.

అనంతరం బూర్గంపహాడ్ వ్యవసాయ కమిటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమ శాతాన్ని తనిఖీ చేశారు. ధాన్యం నాణ్యత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.కొనుగోలు ప్రక్రియ పురోగతి, పెండింగ్ ధాన్యం వివరాలు తెలుసుకుని, సన్న మరియు దొడ్డు రకం ధాన్యాల కొనుగోలుకు వేర్వేరు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, లైటింగ్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని అధికారులను ఆదేశించారు.

పి.ఆర్--126 దొడ్డ రకం ధాన్యం నాణ్యతపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలపై వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి, పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్యపై పూర్తి వివరాలు సేకరించి ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో స్పష్టత తీసుకువచ్చి రైతులకు నష్టం కలగకుండా చూడాలని తెలిపారు

ప్రతి రైతు వద్ద ఉన్న చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని, ఎవరూ నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు రిజిస్టర్, రసీదు పుస్తకాలను పరిశీలించి నమోదు విధానాన్ని సమీక్షించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపీడీవో జమలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలసదనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 21, 2026 :**

బాలసదనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాల సదనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63, 163 జి రహదారుల ఏర్పాటులో భాగంగా మంచిర్యాల జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి జరగబోయే సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన

- ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21**




మహబూబాబాద్ జిల్లా

ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22 .4. 26 నుండి జరగబోయే సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ డిపోల వద్ద సన్నాహక గేటు మీటింగ్ మహబూబాబాద్ డిపోలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి డిపో అధ్యక్షులు కే .మల్లయ్య అధ్యక్షత వహించి ప్రసంగించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.ఆర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాభి లక్ష్మయ్య ప్రసంగిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో 55 రోజులు సమ్మె చేసినప్పటికీ నాటి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా ఆర్టీసీలో యూనియన్ లను తీసేసి కార్మిక సమస్యలు మరింత పెంచడం జరిగింది. ఆర్టీసీని విలీనం చేస్తున్నామని చెప్పి చేయకుండానే కార్మికుల ఆగ్రహానికి గురై ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ఆర్టీసీని విలీనం చేస్తానని, యూనియన్లకు గుర్తింపు ఇస్తామని, కొత్త బస్సులు కొనుగోలు చేస్తామని, 2017 2021 వేతన సవరణ చేసి బకాయిలు చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఈరోజు వరకు ఆర్టీసీ కార్మికులకు ఎలాంటి ఆర్థిక ప్రయోజనం ఇవ్వకుండా మరింత పనివారం పెంచి కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువచ్చి స్టాఫ్ ను తగ్గించి, నూతన రిక్రూట్మెంట్ చేయకుండా, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుండా, కార్మిక సంఘాలను పునరుద్ధరించకుండా జాప్యం చేస్తున్నారని జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు 22 .4 2026 నుండి జరిగే సమ్మెకు తెలంగాణ మజ్దూర్ యూనియన్ సంపూర్ణ మద్దతు ఇస్తూ కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది .ఇప్పటికైనా ప్రభుత్వం సమ్మెలోకి కార్మికులు వెళ్లకుండా చర్చలకు పిలిచి కార్మికుల యొక్క అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని కోరడం జరిగింది.ప్రధాన సమస్యలుఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి కార్మిక సంఘాలను పునరుద్ధరించి ఎన్నికలు నిర్వహించాలి ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేటు వారికి ఇవ్వకుండా ఆర్టీసీ కొని డిపోల ద్వారా నడిపించి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి 2021,2025 వేతన సవరణను వెంటనే చేయాలి 2017 వేతన సవరణ బకాయిలను, ఇతర సెటిల్మెంట్లను రిటైర్ అయిన కార్మికులందరికీ చెల్లించాలి అన్ని కేటగిరీలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి ప్రమోషన్లు కల్పించాలి నూతన బస్సులు కొనుగోలు చేసి మహా లక్ష్మి ద్వారా జరిగే ఇబ్బందులను తొలగించి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి. మహాలక్ష్మి టికెట్ డబ్బులు నెలకు 450 కోట్లుబకాయి లేకుండా ఆర్టీసీకి చెల్లించాలికారుణ్య నియామకాలు రెగ్యులర్ పద్ధతిలో చేపట్టాలి .పిఫ్ . సీసీస్ ల కు బకాయి ఉన్న డబ్బులు వెంటనే చెల్లించాలి. 8 గంటల డ్యూటీలకు బదులుగా 12 నుండి 16 గంటలు డ్యూటీ చేయించే విధానం రద్దు చేయాలి.పై కార్యక్రమశీలో డిపో ట్రాఫిక్, గ్యారేజీ నాయకులు, నభి, రవికుమార్, కృష్ణ, అంజద్,షబ్బీర్,శ్రావణ్,పి .వి . చారి, ఖలీల్,భూక్య రమేష్,పి. ఏ . కుమార్ యాలాద్రి, ,గురుమూర్తి,, హరి కుమార్,,సుమ, రవీందర్ రెడ్డి,శ్రీను, సమ్మయ్య, లింగ స్వామి,డి.వెంకన్న,మంగు,బి . వెంకన్న, చిర్ర వెంకటేశ్వర్లు ,సిహెచ్. వెంకన్న, ఎండి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం,





**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 21, 2026: మంచిర్యాల**

జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం మంచిర్యాల జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని నమ్నూర్ డివిజన్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఈ నేపథ్యంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతుల కొరకు వసతులు, ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమ మిషన్, గోనె సంచులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో రైతులు దళారుల కారణంగా పంట కొనుగోలులో చాల మోసపోయారని, ఇప్పుడు ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయడం శుభ పరిణామమని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండాలని సూచించారు. స్థానిక రైతులు తమకు మరొక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి సంబందిత మార్కెటింగ్ అధికారులతో చర్చించి త్వరలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు డి.సుభాష్, వ్యవసాయ అధికారి రామకృష్ణ, మార్కెట్ కమిటి చైర్మన్ ముని, డివిజన్ కార్పొరేటర్ లు లగిశెట్టి రాజయ్య, రాచమల్ల కమల, టి.ఎం.సి. చంద్రయ్య, వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, ఏరియా లెవెల్ ఫెడెరేషన్ ప్రతినిధి సామల మల్లీశ్వరి, మహిళా సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 21, 2026:**





ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సదుపాయాలు కల్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను సందర్శించి అభివృద్ధి పనులు, వంటశాలలు, మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, మెనూ అమలు ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన విద్య బోధన చేయాలని తెలిపారు. వంటశాలలను పరిశీలించి విద్యార్థులకు ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర వస్తువులను వినియోగించాలని తెలిపారు. బాలికల గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చేస్తున్న చిత్రలేఖనం ప్రక్రియను పరిశీలించి, వారి నైపుణ్యతను అభినందించారు. చిత్రలేఖనంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల పాలై..వృద్ధురాలిని హతమార్చి

ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు సమీపంలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలి కమ్మలపై కన్నేసి ఆమెను గొంతు నులిమి చంపేసిన భార్యాభర్తలను అరెస్టు చేసినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సోమవారం నిందితుల వివరాలు వెల్లడించారు. అవిలాల పంచాయతీ అంబేడ్కర్ కాలనీకి చెందిన పాపమ్మ (78) శనివారం రాత్రి తలుపులు తెరిచి నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి.. టవల్‌తో గొంతు నులిమి ఆమెను హత్య చేశారు. చెవిలోని రెండు కమ్మలు లాక్కుని నిందితులు ముక్కు పుడక తీయడానికి కష్టంగా ఉండటంతో వదిలివెళ్లారు. ఘటనపై కేసు నమోదు చేశాక అదనపు ఎస్పీలు శ్రీనివాసులు, రవిమనోహరాచారి రెండు ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేయగా అసలు గుట్టు వెలుగు చూసింది. మృతురాలి ఇంటికి సమీపంలో నివసిస్తున్న కార్వేటినగరం చిల్లమాకులపల్లికి చెందిన శ్రీనివాసులు (40) మద్యానికి బానిసై అప్పుల పాలయ్యాడు.

# అవకాశాలు రాకపోతేనే ఎక్కువ నేర్చుకుంటాం!



కెరీర్ తొలినాళ్లలో ఎదురైన దెబ్బలు, అనుభవాలే తన కెరీర్‌ను తీర్చిదిద్దాయని అంటోంది బాలీవుడ్ కథానాయిక కంగనా రనౌత్. గతేడాది 'ఎమర్జెన్సీ' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించిందీమె. వైవిధ్యమైన పాత్రలతో, కథలతో సినీప్రియుల్ని అలరిస్తుంటుంది. ప్రస్తుతం 'భారత్ భాగ్య విధాత' అనే సినిమా చిత్రీకరణలో బిజీగా గడుపుతోంది తార. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కంగన సినీ రంగంలో తన తొలి రోజుల్ని గుర్తుచేసుకుంటూ అభిమానులతో కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.

"ముంబయిలో నేను ఇంకా నిలదొక్కుకోవడానికి ఇబ్బంది పడుతున్న సమయంలో అగ్రహీరో సల్మాన్ ఖాన్‌ను కలిశాను. అప్పుడు నాకు కేవలం 16, 17ఏళ్లు ఉంటాయి. 'గ్యాంగ్‌స్టర్' సినిమా ఇంకా రాలేదు. అప్పుడు సల్మాన్ 'ఈమె సంజయ్ లీలా భన్సాలీ హీరోయిన్' అని ప్రశంసించారు. నన్ను వెళ్లి ఆయన్ను కలువమని చెప్పారు. నా దృష్టిలో ఇది చాలా పెద్ద ప్రశంస. సల్మాన్ సూచన వల్లే నేను భన్సాలీని సంప్రదించాను. సంజయ్ ఇంటికి వెళ్లాను. నన్ను సల్మాన్ పంపించారని చెప్పా. భన్సాలీ నాతో ఏ ప్రాజెక్టు గురించి ఒప్పందం చేసుకోలేదు.. కానీ ఇప్పుడు ఆయన నన్ను కలిసినప్పుడల్లా నేను సల్మాన్ మాట విని ఉండాల్సిందని అంటుంటారు. ఆ క్షణం అలా గడిచిపోయింది. 'క్వీన్', 'తను వెడ్స్ మను రిటర్న్స్' తర్వాత 'రామ్‌లీలా'లోని ప్రత్యేక పాట కోసం భన్సాలీ నన్ను సంప్రదించారు. కానీ నేను ఐటెమ్ నంబర్లు చేయాలనుకోవడం లేదని చెప్పాను".

**▪ ఆ హక్కు దీపికకు ఉంది**

"ప్రస్తుతం చిత్రపరిశ్రమలో వర్కింగ్ అవర్స్ గురించి ఎంతో మంది నటీనటులు మాట్లాడుతున్నారు. అయితే ఈ విషయంలో వివాదం సృష్టించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే బాలీవుడ్‌లో ప్రస్తుతం దీపిక స్థానం ఆమె ఎంతో కష్టపడి సంపాదించుకున్నది. పైగా ఇప్పుడామె ఓ బిడ్డకు తల్లి, అగ్రకథానాయిక. ఒకవేళ 8గంటలు మాత్రమే పని చేస్తానని అంటే కచ్చితంగా నటించే విషయంలో నిర్ణయం తీసుకునే హక్కు తనకుంది. గతంలో నేను దీపికను కలిసినప్పుడు తాను ఇంతియాజ్ అలీ సినిమా కోసం 12గంటల పాటు పనిచేస్తున్నట్లు చెప్పింది. అప్పుడు నేను కేవలం 10 గంటలు మాత్రమే పనిచేస్తానని చెప్పా. అప్పట్లో మేము సినిమా కోసం ఎన్ని గంటలైనా పనిచేసేవాళ్లం. చాలా ఉత్సుకతతో ఉండేవాళ్లం. ఏదైనా చేయడానికి రెడీ అనేవాళ్లం. అందుకే మేము సక్సెస్ అయ్యాం".

**▪ దక్షిణాది చిత్రాలకే ఎక్కువ గుర్తింపు**

"భారతీయ చిత్రపరిశ్రమ తగ్గుతున్న బాక్సాఫీస్ రాబడులు, మారుతున్న ప్రేక్షకుల అభిరుచులతో సతమతమవుతోంది. ఒక విధంగా చెప్పాలంటే చిత్రపరిశ్రమ దేశంతో సంబంధాలు తెంచుకుంటోంది. ప్రేక్షకుల భాగస్వామ్యం తగ్గిపోయింది. స్టూడియోలు కనుమరుగవుతున్నాయి. ప్రేక్షకులు మూసధోరణి పద్ధతిలో రూపొందే చిత్రాలను చూడటానికి ఇష్టపడడం లేదు. సంస్కృతి, ప్రాంతీయ కథలపై దృష్టిసారిస్తున్న దక్షిణాది చిత్రాలు ఎక్కువ గుర్తింపును పొందుతున్నాయి. ఇటీవలే విడుదలైన 'ధురంధర్' చిత్రపరిశ్రమకు పునరుజ్జీవం పోసింది. కొత్త ఆశలు కల్పించింది. ఇది ప్రేక్షకులతో నేరుగా మాట్లాడుతోంది. ఇలాంటి సినిమాల్ని ప్రేక్షకులు చూడాలనుకుంటున్నారు".

**▪ హాలీవుడ్‌కి వెళ్లే ప్రణాళిక లేదు**

"నేను ఎప్పుడూ ఒకటే చెప్తుంటాను. మీకు ఏదైన అవకాశం వస్తే మంచిదే. కానీ ఆఫర్లు రాకపోతే ఇంకా మంచిది. ఎందుకంటే అవకాశాలు లేకపోతేనే ఎలా ముందుకెళ్లాలో నేర్చుకుంటారు. ఆ అనుభవాలే మనకు ఇంకా ఎక్కువ విషయాల్ని నేర్పిస్తాయి. ప్రారంభంలో నాకు గుర్తింపు లభించకపోవడం కారణంగానే ఒక చిత్రనిర్మాత, రచయితగా నన్ను నేను నిలబెట్టుకున్నాను. చాలా మంది సినీతారలు హాలీవుడ్‌కి వెళ్తున్నారు. నాకు అక్కడికి వెళ్లే ప్రణాళికలు లేవు. హాలీవుడ్ అంటే అంతగా ఇష్టం లేదు. ఎందుకంటే అమెరికాను గొప్పగా చూపించే సినిమాలు తీయాలనే ఒక ఎజెండా హాలీవుడ్‌కు ఉంది. కాబట్టి మనకు మన సొంత ఎజెండా ఉండాలి. మనం అనవసరంగా అక్కడికి వెళ్లి అమెరికాను గొప్పగా చూపించడానికి ఎందుకు ప్రయత్నించాలి".







## ఆరోజు తుపానే.. ఎన్టీఆర్-నీల్ మూవీ కొత్త విడుదల తేదీ ప్రకటన

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానున్న ఈ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్లు తెలిపింది. "తుపాను తన లక్ష్యాన్ని కనుగొంది. 2027 జూన్ 11న థియేటర్‌లలో తుపాను రావడం ఖాయం" అంటూ కొత్త విడుదల తేదీతో పాటు ఓ అప్‌డేట్‌ను పంచుకుంది . మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. మొదట ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ భావించారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండడంతో దీన్ని ఈయేడాది జూన్ 25కు వాయిదా వేశారు. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలిఉండడంతో ఇప్పుడు వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ప్రశాంత్ నీల్ మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీన్ని రూపొందిస్తున్నారు. సినిమా ఆలస్యమైనా.. అభిమానులు కోరుకునేలా ఉండేలా చూస్తున్నారు.ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ తన లుక్ మార్చుకున్నారు. బరువు తగ్గి నాజూగ్గా కనిపిస్తున్నారు. ఇటీవల తన జిమ్ ఫొటో విడుదల చేయగా అది వైరల్ అయింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## పిల్లల కోసం మా ఇంట్లో ఆ రూల్



ఇండస్ట్రీలోని క్యూట్ జంటల్లో రితేశ్ - జెనీలియా జోడీ ఒకటి. ప్రస్తుతం వీరిద్దరూ 'రాజా శివాజీ' చిత్ర ప్రచారంలో బిజీగా ఉన్నారు. రితేశ్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 1న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఒక ఇంటర్వ్యూలో ఈ జంట ఆసక్తికర విషయాలను పంచుకుంది. దంపతులిద్దరూ ఒకే ఇండస్ట్రీలో పనిచేయడంపై జెనీలియా స్పందించారు. "భార్యాభర్తలు కలిసి పనిచేయలేరనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. మా విషయంలో రితేశ్ నన్ను నమ్మినంతగా మరెవరినీ నమ్మడు, నేను కూడా అంతే. మా మధ్య ఉన్న ఆ గాఢమైన నమ్మకమే మేము కలిసి విజయవంతంగా పని చేయడానికి కారణం" అని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై రితేశ్ దేశ్‌ముఖ్ స్పందిస్తూ.. జెనీలియా గొప్ప నిర్మాత అని కొనియాడారు. ఆమె కొన్ని విషయాల్లో అలా కఠినంగా ఉండడమే తనకు ఇష్టమన్నారు. పనిపై ఆమెకున్న నిబద్ధతను అది తెలియజేస్తుందని అన్నారు.

**▪ ఒత్తిడిని తనే డీల్ చేస్తాడు..**

సినిమా విడుదలకు ముందు ఉండే టెన్షన్ గురించి జెనీలియా చెబుతూ.. "మా ఇద్దరికీ ఒత్తిడి ఉంటుంది. కానీ రితేశ్ దాన్ని బాగా డీల్ చేస్తాడు. ఒకవేళ అతను చాలా ఆందోళనగా ఉంటే నేను ధైర్యంగా ఉంటాను. నేను కంగారుపడితే తను నాకు అండగా ఉంటాడు. అతడికి మరీ ఎక్కువ ఒత్తిడి అనిపిస్తే హాయిగా నిద్రపోతాడు" అని తెలిపారు.

**▪ అది మా రూల్..**

తమ పిల్లలతో గడిపే సమయం గురించి జెనీలియా ఒక ప్రత్యేక విషయాన్ని చెప్పారు. "మేము ప్రతి వారం ఒక ఐకానిక్ హిందీ సినిమాను పిల్లలతో కలిసి చూస్తాం. పిల్లల కోసం రితేశ్ ఈ రూల్ పెట్టాడు. కానీ, వాళ్ల కంటే తనే ఎక్కువగా సినిమాలో లీనమైపోతాడు" అని జెనీలియా సరదాగా చెప్పారు.

**▪ సినిమాల కంటే రీల్స్ గురించే అడుగుతున్నారు..**

తమ సోషల్ మీడియా రీల్స్‌కు వచ్చే ఆదరణ చూసి రితేశ్ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అభిమానులు ఇప్పుడు తన సినిమాల కంటే రీల్స్ ఎప్పుడు వస్తాయని ఎక్కువగా అడుగుతున్నారని అన్నారు. ఇంత ఆదరణ పొందటం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తాను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు మొదటి సినిమానే చివరిది అవుతుందని అనుకున్నట్లు చెప్పారు. తన 23 ఏళ్ల సినీ ప్రయాణంలో ప్రేక్షకులు చూపిస్తోన్న ఆదరణే గొప్ప విజయమని వివరించారు.



## 'అగధ'లో మహాదేవి

'డర్టీ హరి', 'మళ్లీ పెళ్లి' చిత్రాల తర్వాత ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'అగధ'. కాశీ విశాలాక్షి బలుసు నిర్మించారు. కామాక్షి భాస్కర్ల ఇందులో మహాదేవి అనే ఓ ప్రధాన పాత్ర పోషించినట్లు దర్శక నిర్మాతలు సోమవారం ప్రకటించారు. ఈ మేరకు ఆమె పాత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. అందులో తను ఆధ్యాత్మిక వాతావరణంలో.. ఓ విగ్రహం ముందు నల్ల చీర కట్టుకుని సీరియస్ లుక్‌లో ఆసక్తికరంగా కనిపించింది. ఈ కథలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యముందని.. ఆధ్యాత్మిక మూలాలతో గాఢంగా ముడిపడిన వ్యక్తిగా కనిపిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాలో 45నిమిషాల వీఎఫ్ఎక్స్ వర్క్ కనిపిస్తుందని.. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు దర్శక నిర్మాతలు తెలిపారు.



## కొత్త చిత్రానికి శ్రీకారం

కథానాయకుడు విజయ్ దేవరకొండ.. 'హాయ్ నాన్న' ఫేమ్ శౌర్యువ్ కలయికలో ఓ బహుభాషా చిత్రం రూపొందుతోంది. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమా సోమవారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి కథానాయకుడు నాని క్లాప్ కొట్టారు. మైథలాజికల్ యూనివర్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాతో ప్రేక్షకులకు ఓ సరికొత్త ప్రపంచాన్ని చూపించనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. గ్లోబల్ హంగులతో ముస్తాబవుతున్న ఈ సినిమాకి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతమందిస్తున్నారు. ఎరిక్ డస్ట్ వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్‌గా, అలెజాండ్రో మార్టినెజ్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

## తెలుగులోకి 'వాలా 2'



చిన్న చిత్రంగా విడుదలై.. మలయాళ చిత్రసీమలో భారీ విజయాన్ని దక్కించుకున్న సినిమా 'వాలా 2'. ఇప్పటికే అక్కడ రూ.200కోట్ల వసూళ్లు సాధించిన ఈ చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. హషీర్ హెచ్, అలన్ బిన్ సీరాజ్, అజిన్ జాయ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాని సావిన్ ఎస్ఏ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. సాహు గారపాటి దీన్ని విపిన్ దాస్, హారిస్ దేశం, పీబీ అనిష్, ఆదర్శ్ నారాయణ్, ఐకాన్ స్టూడియోస్‌తో కలిసి నిర్మించారు. ఇది ఈనెల 24న తెలుగులో విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే హీరో నాని సోమవారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇది కొందరు కుర్రాళ్ల కాలేజీ లైఫ్, వాళ్ల స్నేహాలు, గొడవలు.. జీవితంలో స్థిరపడే క్రమంలో ఎదుర్కొన్న సవాళ్ల చుట్టూ సాగే కథగా ఉండనున్నట్లు అర్థమవుతోంది. వినోదంతో పాటు బలమైన భావోద్వేగాలతో మిళితమై ఉన్నట్లు తెలుస్తోంది.

# అంగన్వాడీ ఆయా ఉద్యోగాలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్.

జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.ఏప్రిల్ తేది 21

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలంలో అంగన్వాడీ ఆయా ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ముఖ్యమైన ప్రకటన వెలువడింది.

ఈ నియామకాల ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం ఈ నెల 23వ తేదీ (గురువారం) ఉదయం 11:00 గంటలకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం,కొయ్యూరులో నిర్వహించనున్నట్లు సీడీపీవో ఎల్. దేవమణి తెలిపారు.




దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నిర్దేశిత సమయానికి హాజరుకావాలని అధికారులు సూచించారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరు కావడం తప్పనిసరని అన్నారు

# ద్వారకాతిరుమల శివాలయంలో ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు



పల్లకిలో ఆదిశంకరాచార్యులు విగ్రహం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 21 ద్వారక తిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్ర పాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతిని పురస్కరించుకుని ఆలయ అర్చకులు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా తొలుత స్వామివారి నగర సంకీర్తన కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ఆది శంకరుల విగ్రహాన్ని పల్లకిలో ఉంచి, మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాలు మరియు వేద మంత్రోచ్చారణల మధ్య పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అడుగుడుగునా నీరాజనాలు అర్పిస్తూ సంకీర్తనలో పాల్గొన్నారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో శివలింగానికి అత్యంత భక్తిశ్రద్ధలతో మహన్యాసపూర్వకఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ క్రతువును శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. భక్తుల కోలాహలం

ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

లోక కళ్యాణార్థం మరియు అద్వైత సిద్ధాంత కర్త అయిన శంకరుల బోధనలను స్మరిస్తూ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకతో ద్వారకాతిరుమల క్షేత్రంలో అటు శ్రీవారి భక్తులు, ఇటు శివ భక్తుల కలయికతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ద్వారకాతిరుమలలో ప్రత్యేక పూజలు.





జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తొలి మెట్టు వద్ద గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ సువర్ణ రాజు మరియు జనసేన నాయకులు కలిసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తమ అభిమాన నాయకుడు పవన్ కళ్యాణ్ క్షేమంగా తిరిగి ప్రజా సేవలోకి రావాలని వారు కోరిప్రార్థించారు.

అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మరియు ఇతర ముఖ్య నేతలు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసైనికులు, వీర మహిళలు పాల్గొని పవన్ కళ్యాణ్ ఆరోగ్యం పట్ల తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డికర్ల సువర్ణ రాజు జనసైనికులు ,వీర మహిళలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక






తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 21/జనసముద్రం న్యూస్ :

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్, మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖల ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ వేదికలో మొత్తం రూ. 5,99,16,851/- విలువైన పనుల నివేదికలను గ్రామపంచాయతీల వారీగా సమర్పించారు. ఈ సమావేశంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న , ప్రెసిడింగ్ ఆఫీసర్ బి. రామ్ ప్రసాద్, డి.వి.ఓ కె. రత్న కుమారి, హెచ్ఆర్ నరేష్, అంబుడ్స్ మెన్ కె. ఖాదర్ భాషా, ఎంపీడీఓ భారతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. తనిఖీల్లో తేలిన అవకతవకలకు గాను రూ 4,978 రికవరీ, రూ. 4వేల జరిమానా విధించారు. మరో రూ. 12,42,134 విలువైన పనులపై లోతైన విచారణ కోసం అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సత్యవతి, టెక్నికల్ అసిస్టెంట్ సింహాద్రి, వీరబాబు, ఏపీవో నాగ శేష వేణి, ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ లను ఎస్టీ జాబితాలోకి చేర్చాలి : మాడెబోయిన గురు ప్రసాద్



జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 21;

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ కులస్తులను 'ఎస్టీ' జాబితాలో చేర్చాలని పల్నాడు జిల్లా ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు మాడెబోయిన గురుప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. పల్నాడు జిల్లా మాచర్లలో మంగళవారం జరిగిన ముదిరాజ్ కులస్థుల సమావేశంలో గురు ప్రసాద్ మాట్లాడుతూ.. ముదిరాజ్ లు మొదటి నుండి ఒక కుల వృత్తి అనేది ఏది లేకుండా సంచార జీవనం ద్వారా జీవనాన్ని కొనసాగిస్తున్నారని, రాజకీయ పరంగా చట్టసభల్లో కనీసం ఒక స్థానం సంపాదించాలన్నటువంటి అవకాశం ముదిరాజ్ లకు కనుచూపు దూరంలో లేదని, జనాభా పరంగా చాలా పెద్ద సంఖ్యలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.

# దండేపల్లి గ్రామంలో పంచరాగి భూమి సంరక్షణ సంఘం ఏర్పాటు అధ్యక్షులుగా కామెర లక్ష్మణ్ ఏకగ్రీవ ఎన్నిక



ఎల్కతుర్తి ఏప్రిల్ 21,(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం దండేపల్లి గ్రామంలో పంచరాగి భూముల సంరక్షణకు కీలక నిర్ణయం తీసుకున్నారు.

గ్రామంలోని భూ సర్వే నం: 439 పరిధిలో ఉన్న పంచరాగి భూములను రక్షించేందుకు గ్రామస్థులు ముందుకు వచ్చి ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 21-04-2026న గ్రామంలో జరిగిన సమావేశంలో "పంచరాగి సంరక్షణ సంఘం"ను అధికారికంగా స్థాపించారు. గ్రామ పెద్దలు, రైతులు, యువకులు హాజరై భూముల పరిరక్షణ అవసరాన్ని ప్రాముఖ్యతతో చర్చించారు. భూములపై అక్రమ ఆక్రమణలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్ తరాలకు ఈ భూములను కాపాడాల్సిన బాధ్యత అందరిదని నిర్ణయించారు. ఈ సంఘానికి కామెర లక్ష్మణ్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకోగా, మారపాక సంపత్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. జన్ను బాబు ప్రధాన కార్యదర్శిగా, కట్కూరి ఎల్లమ్మ సహాయ కార్యదర్శిగా నియమితులయ్యారు.

సభ్యులుగా మారుపాక లచ్చమ్మ, గొల్లె లింగయ్య, కట్కూరి రవి తదితరులు ఎన్నికయ్యారు. సంఘం ద్వారా పంచరాగి భూముల రికార్డులను సక్రమంగా నిర్వహించడం, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుని రక్షణ చర్యలు చేపట్టడం, గ్రామస్థులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు కామెర లక్ష్మణ్ మాట్లాడుతూ, గ్రామ భూములు గ్రామ ప్రజల ఆస్తి అని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఎలాంటి వివాదాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సంఘానికి పూర్తిసహకారం అందిస్తామని తెలిపారు.

# ఎల్కతుర్తి ఎంపీడీవోకు వినతి పత్రం ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్

ఎల్కతుర్తి, ఏప్రిల్ 21 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తోందని ఆరోపిస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో విజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రోజురోజుకు బలహీనపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకురావాలని యోచిస్తున్న 'విబిజీ రామ్ బిల్లు'ను వెంటనే రద్దు చేసి, ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను వివరించిన ఆయన, సకాలంలో వేతనాలు అందకపోవడంవల్లతీవ్రఇబ్బందులుఎదురవుతున్నా యని తెలిపారు. పని ప్రదేశాల్లో మంచినీరు, నీడ, మెడికల్ కిట్ల వంటి కనీస సౌకర్యాలు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ప్రతి ఏడాది బడ్జెట్‌లో కోతలు విధిస్తూ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని ఆరోపించారు.



ఇక కేంద్రం ప్రతిపాదిస్తున్న కొత్త చట్టం వల్ల కూలీలకు మరింత నష్టం జరుగుతుందని, 2005లో ఎంతో పోరాటంతో సాధించిన ఈ చట్టాన్ని బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. పని ప్రదేశాల్లో రోజుకు రెండుసార్లు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేసి, ఒక్కసారి ఫోటో తీస్తే చాలని సూచించారు.

ఫోటో రాకపోతే వేతనంలో కోత విధించడం అన్యాయమని అన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, కొలతల వ్యవస్థ లేకుండా రోజువారీ వేతనం రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు లోకిని స్వరూప, సుబ్రహ్మణ్యం, రాధ, కరుణ, షణ్ముఖం, యాదగిరి, సర్కార్, అజ్మీర బిక్షపతి, మెట్టు సమ్మయ్య, రజితతో పాటు మహిళలు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలోకి వస్తారు: ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రావుల రాజేంద్రప్రసాద్

విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలోకి వస్తారనీ ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రావుల రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం విజయవాడ గుణదల మేరీ మాత ఆలయంలో చర్చ్ ఫాదర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ నాయకులు కొవ్వొత్తులు వెలిగించి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో ప్రజాసేవలో గతంలో లాగా నిమగ్నం అవ్వాలనీ మంగళవారం జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రావుల రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సైతం కోరుకున్నారంటే, అది డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ యొక్క వ్యక్తిత్వానికి నిదర్శనమని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల సైతం రోడ్లు వేయాలని సోషల్ మీడియా వేదికగా కోరిన వెంటనే స్పందించి నిధులు కేటాయించి నూతనంగా రోడ్ల నిర్మించిన ఘనత కూడా ఆయనకే దక్కిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖలు దేశంలోని అత్యుత్తమ పని విధానంలో నంబర్ వన్ స్థానానికి చేరుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు కామళ్ళ సోమనాథం, రెండో డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు ముత్యాల కృష్ణ, జనసేన పార్టీ నాయకులు బెస్ట్ హాస్పటల్ ఎండి డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, మధ్యలో రామకృష్ణ, దోమకొండ అశోక్, రుద్ర శేఖర్ నాయుడు, కెంబూరి కృష్ణ, దాసరి నాగరాజు, వీర మహిళ కళ్యాణి కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# (ఆర్.డి.ఎస్) ఆర్డీఎస్ కుడికాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

**- ఆర్.డి.ఎస్ కుడి కాలువ పనులను తక్షణమే పూర్తి చేయాలి: బహుజన సేన సమితి డిమాండ్**

**- ఆర్.డి.ఎస్ కుడికాలువ ను సందర్శించిన రాష్ట్ర అధ్యక్షులు గడ్డం నాగేంద్ర**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 20

కోసిగి: ఆర్.డి.ఎస్ (రాజోలిబండ డైవర్షన్ స్కీమ్) కుడి కాలువ పనుల పట్ల ప్రభుత్వం మరియు అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యంపై బహుజన సేన సమితి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం కోసిగి మండల పరిధిలోని ఆర్.డి.ఎస్ కుడి కాలువ నిర్మాణ పనులను బహుజన సేన సమితి రాష్ట్ర అధ్యక్షులుగడ్డంనాగేంద్రక్షేత్రస్థాయిలోపరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ క్రింది కీలక అంశాలను లేవనెత్తారు:

రైతుల కష్టాలు: ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ కాలువ పనులు నత్తనడకన సాగుతుండటంతో రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం సమీపిస్తున్నా పనుల్లో వేగం పెరగకపోవడం దురదృష్టకరం.





నిధుల జవాబుదారీతనం: ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటి వరకు ప్రభుత్వం కేటాయించిన నిధులు ఎంత..?, ఖర్చు చేసిన నిధుల వివరాలను బహిర్గతం చేయాలి. వచ్చిన నిధులు సద్వినియోగం కాకుండా పనులు ఆగిపోవడానికి గల కారణాలకు అధికారులు సమాధానం చెప్పాలి అని బహుజన సేన సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం నాగేంద్ర

**ప్రభుత్వానికి డిమాండ్ చేశారు..**

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, ఆర్.డి.ఎస్ కుడి కాలువ తొలి దశ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ మరియు ఇతర సాంకేతిక అడ్డంకులను తొలగించి రైతులకు సాగునీరు అందించాలి.

**హెచ్చరిక**

నిధుల కేటాయింపులో మరియు పనులు అమలులో జాప్యం జరిగితే, రైతులతో కలిసి బహుజన సేన సమితి ఆధ్వర్యంలో తాలూకా స్థాయిలో, మరియు జిల్లాస్థాయిలో ,పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గడ్డం నాగేంద్ర హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బహుజన సేనా సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర, బహుజన సేన సంఘం నాయకులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు..

# సెల్ఫ్ ఎన్యుమరేషన్' అవగాహన ర్యాలీ



**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 21/జనసముద్రం న్యూస్ :**

ఎస్.జి.ఎస్.డబ్ల్యూ డైరెక్టర్ ఆదేశాల మేరకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. భారతి ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డు పరిధిలో 'సెల్ఫ్ ఎన్యుమరేషన్'పై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ ప్రజలు తమ వివరాలను se.census.gov.ఐఅ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో స్వయంగా నమోదు చేసుకోవచ్చు. ఈ డిజిటల్ ప్రక్రియలో 33 ప్రశ్నలు ఉంటాయి, దీని ద్వారా ఖచ్చితమైన సమాచారం ఉంటుందని, ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు ఎం.వి. రెడ్డి, కె.వి.ఎస్.ఎస్. మూర్తి మరియు స్వర్ణ గ్రామం-వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# 30న చినవెంకన్న కళ్యాణోత్సవం, నూతన బోర్డు ఏర్పాట్లపై ఎమ్మెల్యే మద్దిపాటి సమీక్ష.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల క్షేత్రంలో ఈ నెల 30వ తేదీన జరగనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన ట్రస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకారం, అత్యంత ప్రతిష్టాత్మకమైన కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆలయ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేడుకలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో వెంద్ర త్రినాథరావుకు సూచించారు.నూతన ట్రస్ట్ బోర్డ్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా, క్రమశిక్షణతో నిర్వహించేలా చూడాలి. కళ్యాణోత్సవానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వాహనాల పార్కింగ్, భద్రత విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలి.ఆలయ పరిసరాలు, ఘాట్ రోడ్డు మార్గాల్లో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా ప్రత్యేక పారిశుధ్య బృందాలను ఏర్పాటు చేయాలి.స్వామివారి ఆశీస్సులతో జరిగే ఈ వేడుకలు భక్తుల మనసు గెలుచుకునేలా ఉండాలని, ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు, ఇతర ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేటి అన్నమ్మ కు ఆర్థిక సహాయం అందజేసిన చల్లా రాజారత్నం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 21;**

పల్నాడు జిల్లామాచర్ల జూలకంటి నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మాచర్ల పట్టణంలోని 8వ వార్డు రూప్ లైన్ కాలనీ లో నివాసముంటున్న ఆలేటి అన్నమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న టీడీపీ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం 5,000 రూపాయలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అందజేశారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు లోని హాస్పిటల్ యాజమాన్యంతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మూరబోయిన శ్రీహరి, బత్తుల దుర్గ, వంకాయలపాటి మహేష్, వేముల సాయి, ఆలేటి నాగరాజు, సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యా వివాహం కౌమారగర్భం తల్లి ఆరోగ్యానికి గొడ్డలి పెట్టు : ఎస్సై శోభ



**అక్కిరెడ్డిపల్లి జనసముద్రం ఏప్రిల్ 22**

బాల్య వివాహం,కౌమరా గర్భం, టినే ఏజ్ ప్రగ్నన్సీ పైన అంగన్వాడీ టీచర్లు, ఆశ లు , ఏఎన్ఎంలు లకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం లో ఎస్సై శోభ బాల్య వివాహం కౌమారదశలో గర్భం తల్లి ఆరోగ్యానికి గొడ్డలి పెట్టు అని పేర్కొన్నారు సీడీపీఓ జహారబీ మాట్లాడుతూ బాల్యవివాహం వాళ్ళ గర్భం దాల్చిన పిల్లలకు భవిష్యత్తులో రక్తహీనత మరియు అనారోగ్యం సమస్యలు వస్తాయి అని వివరించారు పిల్లల, మహిళకు ఎలాంటి సమస్యలు వచ్చిన మన ఎస్ ఐ శోభ దృష్టికి తీసుకురావాలి అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో తరువాత 8వపోషణ పక్వాడ నిర్వహించారు సీడీపీఓ మాట్లాడుతూ పోషక ఆహారం వాళ్ళ పిల్లకి మెదడుకి అభివృద్ధి జరుగుతుంది అని వివరించారు తరువాత జిల్లా బాల పరిరక్షణ విభాగం సిబ్బంది రక్షణ అధికారి వెంకట రవి కుమార్ మాట్లాడుతూ ఎక్కడ అయినా బాల్య వివాహం జరిగిన స్నానిక, లేదా జిల్లా స్థాయి అధికారులకు తెలియజేయాలి అని పిల్లకు ఎలాంటి సమస్య ఉన్న 1098 కాల్ చేసి చెప్పాలి అని వారి పేరు ఊరు గొప్యంగా ఉంచుతాం అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో దూప్యూటీ ఎంపీడీఓ, ఉషారాణి,మెడికల్ ఆఫీసర్, రవికుమార్ ఎంఈఓ చక్రినాయక్ సూపర్వైజర్లు , అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్స్ఖ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు

# అంకమరావు ఆధ్వర్యంలో పట్లవీడు లో జరిగిన సిఎం చంద్రబాబు నాయుడి పుట్టినరోజు వేడుకలు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఏప్రిల్ 21;**

జన హృదయ నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉక్కు సంకల్పంతో అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రపంచ పటంలో నిలిపిన అమరావతి నిర్మాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడి పుట్టినరోజు వేడుకలు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో ఘనంగా జరిగాయి.

ఈ పుట్టినరోజు వేడుకలు వెల్దుర్తి మండలం టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో వెల్దుర్తి మండలం క్లస్టర్ ఇన్చార్జ్ రొండి ఆంజనేయులు (బికాం, ఎల్ ఎల్ బి), ఉప్పలపాటి గంగాధర్, అజిత్ యాదవ్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేకు ను కట్ చేసి, బాణాసంచా కాలుస్తూ చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ద్వారకాతిరుమల శ్రీవారి చెంత 'గోబర్ ధన్' వెలుగులు.

## గోవర్ధన్ ప్లాంట్‌ను ప్రారంభించిన పట్టాభి రామ్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు..





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పర్యావరణ పరిరక్షణ దిశగా ఒక అడుగు పడింది. రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ. 50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన గోవర్ధన్ 'గోబర్ గ్యాస్' ప్లాంట్ను మంగళవారం ప్రారంభించారు. ముందుగా రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కార్పొరేషన్ ఎండి మరియు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కలిసి ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు,అర్చకులు తూర్పు గాలి గోపురం వైపు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖా మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు , స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.

వారికి ఆలయ ఈవో వి త్రినాథరావు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.ఆలయ పరిసరాల్లో నూతనంగా నిర్మించిన గోబర్ ధన్ ప్లాంట్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ.. దేవాలయాల్లోని వ్యర్థాలను, గోశాలల నుండి వచ్చే వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించుకుని ఇంధనంగా మార్చడమే ఈ ప్లాంట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... పర్యావరణ హితమైన ఇంధన ఉత్పత్తికి ఇటువంటి ప్రాజెక్టులు ఎంతో అవసరమని గోపాలపురం నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఈ ప్లాంట్ ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కూచిపూడి ఉదయ భాస్కర్, దేవస్థానం ఈఓ వి. త్రినాథరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు చింతమనేని హనుమంతరావు, కంపసాటి నాగ సీత.జనసేన ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్, ఏఎంసీ వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు. సొసైటీ చైర్మన్లు పోలిన శ్రీనివాసరావు, అద్దంకి శేఖర్, జడ్పీటీసీ శ్యామ్యులు, నల్లజర్ల మండల పార్టీ అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, రాజమండ్రి పార్లమెంట్ ఉపాధ్యక్షులు జమ్ముల సతీష్, గోపాలపురం నియోజకవర్గం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, సొసైటీ చైర్మన్ అద్దంకి శేఖర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టమర్తి రూపేష్ కుమార్, ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరి కిషోర్, సీనియర్ నాయకులు దేవరపల్లి వీరాస్వామి చౌదరి,మాజీ పశ్చిమగోదావరి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మొగతడకల శ్రీనివాసరావు, మండల యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ వివిధ మండలాల అధ్యక్షులు కార్యక్రమంలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్స్ ఫలితాలలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యార్థుల విజయకేతనం



**లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 21 జనసముద్రం న్యూస్**

ఎన్‌టిఏ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2026 (సెషన్2) ఫలితాలలో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజ్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాంత విద్యార్థులు ఐఐటీ శిక్షణ కోసం గతంలో ఎంతో వ్యయప్రయాసలతో సుదూర ప్రాంతాలకు వెళ్తుండేవారని గుర్తుచేశారు. తల్లిదండ్రుల కోరిక మేరకు ఉన్నత ప్రమాణాలతో, ఎక్కడా రాజీ పడకుండా ఐఐటీ శిక్షణతో కూడిన కళాశాలను 2021లో ప్రారంభించామని తెలిపారు. కళాశాల ప్రారంభం నుండి జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ విజయాలకు నిలయంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విజయ పరంపరను కొనసాగిస్తూ ఈసారి ప్రకటించిన మెయిన్స్ ఫలితాలలో గత సంవత్సరం కంటే రెట్టింపు ఫలితాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

ఈ సంస్థను ప్రాంతీయ స్థాయి మాత్రమే కాకుండా రాష్ట్ర స్థాయిలో అగ్రశ్రేణి విద్యాసంస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు.నిన్నటి ప్రకటించిన ఫలితాలలో:వరుణ్ సందేశ్ 99.93,మహమ్మద్ ఫైజాన్ 99.81,ఎం. వెంకట కార్తిక్ రెడ్డి 99.53,వై. వెంకట ప్రణీత్ రెడ్డి 99.37,వై. కృష్ణ చైతన్య రెడ్డి 99.29,ఆర్. శ్యాంసుందర్ రెడ్డి 99.29పర్సంటైల్సాధించారు.

అలాగే 99 పర్సంటైల్స్ పైగా 6 మంది విద్యార్థులు,98 పర్సంటైల్స్ పైగా 14 మంది విద్యార్థులు, 95 పర్సంటైల్స్ పైగా 24 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 50 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారు.చైర్ పర్సన్ బీరం సరస్వతమ్మ మాట్లాడుతూ,

ఇక్కడ చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షలలో రాణించడం ఆనందదాయకమని, వీరిని ఈ స్థాయికి తీసుకువచ్చిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.డైరెక్టర్ బీరం స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ, బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ప్రారంభించిన ఐఐటీ ఫౌండేషన్ బ్యాచ్ విద్యార్థులు ఈ ఫలితాలలో ఉత్తమంగా రాణించడం, పాఠశాలలో జరుగుతున్న నాణ్యమైన బోధనకు నిదర్శనమని పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ హేమచంద్ర మాట్లాడుతూ, కళాశాల ప్రారంభం నుంచే అత్యుత్తమ బోధన, సమగ్రమైన షెడ్యూల్స్, ప్రతి విద్యార్థి ప్రగతిపై నిరంతర విశ్లేషణ మా విజయానికి ప్రధాన కారణమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ భాస్కర్ రెడ్డి, బషీర్, శ్రీనివాసులు రెడ్డి , స్కూల్ ప్రిన్సిపల్ శ్వేత , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబడుతున్న చింతలపూడి బస్టాండ్ ఆధునికరణ పనులను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పరిశీలించారు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్21**





పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి, నాణ్యత విషయంలో రాజీ పడకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. బస్సు స్టాండ్ లో మరుగుదొడ్లు, భవనాలకు నూతన రంగులతోకొత్తరూపునుసంతరించుకునేలా చేయడం వంటివి మరియు నైట్ హాల్ట్ ఉండే డ్రైవర్లకు విశ్రాంతి గదులు,త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు,

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా బస్టాండ్‌ను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు.

ఈ పనులు పూర్తయిన తర్వాత చింతలపూడి పట్టణానికి మరింత సౌకర్యవంతమైన రవాణా కేంద్రంగా మారుతుందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు,

కాసేపు బస్టాండ్ లో ఉన్న దుకాణాలలో సాధారణ వ్యక్తిగా కాసేపు అక్కడున్న ప్రయాణికులకు తినుబండారాలు అందించారు,

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల రుణ ప్రణాళికపై శిక్షణ





**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 21/జనసముద్రం న్యూస్ :**

మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు 2026-27 వార్షిక రుణ మరియు జీవనోపాధి ప్రణాళిక యాప్ వినియోగంపై సెర్ప్ సీఈఓ జూమ్ మీటింగ్ ద్వారా మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీఎం సూరమ్మ మాట్లాడుతూ సభ్యులకు భవిష్యత్తులో అవసరమయ్యే బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి వంటి రుణాల కోసం ఇప్పుడే సర్వే నిర్వహించి ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంఘ సభ్యుల పాత అప్పుల నిల్వలను రికార్డు చేసి, సమావేశం నిర్వహించి బయోమెట్రిక్ ద్వారా వివరాలను సర్వర్‌లో నమోదు చేయాలని, తీసుకునే ప్రతి రుణం తప్పనిసరిగా జీవనోపాధి మెరుగుదలకే వినియోగించాలని సూరమ్మ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిసి హరిబాబు, ధారా లక్ష్మీ, ఎం. వెంకట లక్ష్మీ, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## బడి పిలుస్తుంది నివాస ప్రాంతాల్లో విద్యార్థుల గుర్తింపు

### - ప్రధాన ఉపాధ్యాయులు: పవిత్ర పాఠశాల ప్రధాన డోనర్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి



**రైల్వే కోడూరు, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21**
**(నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02 హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల నమోదుకు పాఠశాల అభివృద్ధికి విద్యార్థులను గుర్తింపు కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం లోకేష్ బాబు ఆధ్వర్యంలో ప్రధాన దాత గత 12 సంవత్సరాల గా ప్రభుత్వ పాఠశాలకు ఎన్నో రకాల అవసరాల నిమిత్తం ప్రధాన పలు రకాల దాతగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ స్వయంగా ప్రధానోపాధ్యాయులతో కలిసి ప్రతి ఇంటికి, ఇంటింటికి వెళ్లి విద్యార్థులను చేర్పించండి మన ఊరు మనబడి మన గ్రామం మన పాఠశాల అభివృద్ధి మన విద్యార్థుల భవిష్యత్తు గుర్తించండి పాఠశాలలో నమోదు చేసుకున్న విద్యార్థికి వారి తల్లిదండ్రులకు తక్షణం ఐదు వేల రూపాయలు నగదు సహాయం బహుమతి రూపంలో అందజేయుటకు ప్రధాన దాతగా ముందుకు వచ్చి ప్రతి ఇంటికి ప్రధానోపాధ్యాయులు పవిత్ర వారితో కలిసి విద్యార్థుల నమోదుకు వారి వంతు కృషి చేశారని గత 12 సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచుటకు వారి వంతు సహకారం అందిస్తూ చుట్టుపక్క ప్రాంతాలలోని అటవీ ప్రాంతాలలో ఉన్న పిల్లలను సైతం గుర్తించి పాఠశాలలో చేర్పించి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవిత్ర తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల సమీపంలో ఉన్న కమిటీ మెంబర్ మడగలం రాజేష్ , మాజీ విద్యా కమిటీ చైర్మన్ భర్త మడగలం. రమేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొట్టం సాగరయ్య మాజీ విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం చంద్రమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

## చెంచులకు దుప్పట్లు పంపిణీ

**అర్ధవీడు ఏప్రిల్ 21 (జన సముద్రం న్యూస్)**

గ్రామీణ సేవా కార్యక్రమాల్లో భాగంగా 1982-83 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. పాపినేనిపల్లె పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్‌లో చెంచు కుటుంబాలకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు.

ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, గ్రామ ప్రజలతో కలిసిమెలిసి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన వారికి దుప్పట్లు అందజేయడం విశేషం. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిపై చర్చలు జరిపి, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. పేదల పట్ల సానుభూతి చూపాలని, యువత



ఇలాంటి కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు ప్రశంసించగా, లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేసి పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవే నిజమైన సేవ అని వారు పేర్కొన్నారు.



కార్యక్రమంలో వి. నాగేశ్వరరావు, జీవీకే రెడ్డి, యం.వి. నాగేశ్వరరావు, మోదాల కృష్ణారావు, సిద్దారెడ్డి సంజీవరెడ్డి, కొండలరావు, షేక్ హుస్సేన్, టి. మల్లిఖార్జునరావు, పాండు, ఎస్.ఎం. బాష, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు బొమ్మల సెంటర్ నందు మజ్జిగ వితరణ నిర్వహించిన పలివెల



**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**ఏప్రియల్ 21/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక రాజుపాలెం నాలుగు బొమ్మల సెంటర్ నందు మంగళవారం సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలవెల వీరబాబు ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో బాటసారులకు ఈ మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రానున్న రోజుల్లో మరింత ఎండలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎండల తీవ్రతకు ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండాలని, అవసరమైతే తప్ప బయటికి రాకుండా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మండల ప్రెసిడెంట్ డి. చిట్టి స్వామి, వైస్ ప్రెసిడెంట్ సిద్దే నాగరాజు, ఆఫీసు ఇంచార్జ్ మరియు మండల సభ్యురాలు టి. సునీత, రాజానగరం మండల అధ్యక్షులు కోడి బ్రహ్మయ్య, వరద దుర్గాప్రసాద్, సాయి, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రామసింగవరంలో వైసీపీకి భారీ షాక్.

## ఎమ్మెల్యే మద్దిపాటి సమక్షంలో టీడీపీలోకి 50 కుటుంబాల చేరిక.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఏప్రిల్ 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకూ బలపడుతోంది. ద్వారకాతిరుమల మండలం రామసింగవరం గ్రామంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై, ఆ గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు స్వయంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అభివృద్ధికి ఆకర్షితులై..

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..**

నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ధ్యేయమని, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తామని హామీ ఇచ్చారు. రామసింగవరం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులే ఈ చేరికలకు



నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, జి.కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు, రామసింగవరం గ్రామ పార్టీ అధ్యక్షులు రాచమంటి శ్రీను, మాజీ సర్పంచ్ దొప్పసాని సిద్దిరాజు, మండల బీసీ సెల్ కార్యదర్శి ధోప్పసాని బాబురావు, పిచ్చుకల గణపతి మరియు స్థానిక గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ వినతి పత్రం అందజేసిన దండోరా నాయకులు



**శ్రీ సత్య సాయి జిల్లా అమడగూరు మండలం**
**ఏప్రిల్ 21 2026 జనసముద్రం న్యూస్**

ఈ సందర్భంగా అమడగూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ రిజర్వేషన్ పోరాట మండల అధ్యక్షులు యనమల గంగులప్ప మండల ఎమ్మార్పీఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సప్పిడి నిర్మల ఆమడగూరు మండలం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సప్పిడి ట్రైలర్ నరసింహులు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో దండోరా నాయకులు మాట్లాడుతూ

ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ కమిషనర్ చైర్మన్ జవహర్ ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్ రెవెన్యూ భవనంలోనే ఏప్రిల్ 21వ తేదీ మంగళవారం రోజు జిల్లాలో వివిధ శాఖ అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు

అందులో భాగంగానే ఎస్సీ సమక్షేమ పథకాలు అమలు పెండింగ్ వివిధ సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అభివృద్ధి కార్యక్రమాలు రోస్టర్ అమలు తదితర అంశాలపై పూర్తి సమాచారంతో వివిధ శాఖలో హాజరుకావాలని ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచించారు.

## ఆక్రమనలను తొలగించాలి




**జనసముద్రం వీరబల్లి ఏప్రిల్ 21**

కడప జిల్లా వీరబల్లి మండలంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పెద్దివీడు సంఘమువాండ్లపల్లి గ్రామంలోని తిమ్మారెడ్డి చెరువు ను కొందరు కబ్జాదారులు ఆక్రమించి కంచ ఏర్పాటు చేశారంటూ ఆరోపిస్తూ పెద్దివీడు, సంఘంవాండ్లపల్లి మరియు మాట్లి గ్రామాలకు చెందిన గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకులు జగన్ మోహన్ ఐదీఖీ (దళిత బహుజన ఫ్రంట్ )జిల్లా అధ్యక్షులు మరియు సుకుమార్ రెడ్డి నాగార్జున గుడే తాటిగుంట్ల ఈశ్వర్ రెడ్డి సంతోష్ రెడ్డి కామిని సురేష్ దేరంగుల కృష్ణయ్య దేరంగుల జనార్ధన సుబ్బిగాళ్ళ రామాంజులు రాపురి పవన్ కనిత వెంకటరమణ పులగూర కేశవులు మరియు ప్రజలు వీరబల్లి-రాయచోటి రహదారి పై బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహన రాకపోకలు నిలిచిపోయాయి.

ఆక్రమణకు గురైన తిమ్మారెడ్డి చెరువును కబ్జాదారుల నుంచి కాపాడాలి అంటూ ఆక్రమించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోని ఆక్రమనలను తొలగించాలని గ్రామస్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వీరబల్లి మండలంలో రెవిన్యూ అధికారులు కబ్జాదారులకుకొమ్ముకాస్తూ వారికి సహకరిస్తున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించి కబ్జాకు గురైన తిమ్మారెడ్డి చెరువు ను కాపాడాలంటూ కోరుతున్నారు.

## మినీ గ్రీన్ హైడ్రోజన్ పవర్ ప్రాజెక్ట్ స్థాపన కోసం

## ఎత్తిపోతల వద్ద స్థల పరిశీలన



**జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, ఏప్రిల్ 21;**

పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు గురజాల రెవెన్యూ డివిజినల్ అధికారి ఆదేశాల మేరకు, మాచర్ల రూరల్, మండలంలోని తాళ్ళపల్లి గ్రామ శివారు ఎత్తిపోతల ప్రాంతంలో మినీ గ్రీన్ హైడ్రోజన్ పవర్ ప్రాజెక్ట్ స్థాపనకు సంబంధించిన భూమిని ఎమ్మార్వో కిరణ్ కుమార్ పరిశీలించారు.

రాజీ పవర్ లిమిటెడ్ సంస్థ ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ సమక్షంలో అర్జీ దాఖలు చేయడంతో, సంబంధిత భూమిపై సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో మాచర్ల తహశీల్దారు, గురజాల డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, మాచర్ల మండల సర్వేయర్, విజయపురి సౌత్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, తాళ్ళపల్లి గ్రామ సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వితంతు మహిళలకు ఆర్థిక సహాయం

## చైర్మన్ పాణ్యం సుబ్రమణ్య స్వామి

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21**
**రైల్వే కోడూరు (నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**



ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ కొత్తపల్లె గ్రామ నివాస వాస్తవ్యులు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన ధార సుబ్బరాయుడు శ్రీమతి ధర్మపత్ని వితంతు మహిళ మంచానికి పరిమితం అయిన విషయాన్ని గుర్తించిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి చిరు ఆర్థిక సహాయం అందజేస్తూ ప్రతినెల ఎంతోకొంత ఆర్థిక సహాయం అందజేయుటకు దాతల ద్వారా కృషిచేసి అందిస్తామని ప్రత్యేకంగా తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడికి గాయాలు



**తూర్పుగోదావరి/సీతానగరం/**
**ఏప్రియల్ 21/జనసముద్రం న్యూస్ :**

సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కె.ఎన్. శ్రీనివాసరావు మంగళవారం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. రాజమండ్రినుండిసీతానగరం వస్తుండగా, మూనకూడలి జగజ్జీవనరామ్ విగ్రహం వద్ద ఎదురుగా వచ్చిన టీవీఎస్ వాహనం ఆయన బైక్‌ను బలంగా ఢీకొట్టింది.

ఈ ఘటనలో శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా ఆయనను రాజమండ్రిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు.

## రక్తదానం చేసిన వెల్దుర్తి మండల క్లస్టర్ ఇంచార్జి




THALASSEMIA NEEDS BLOOD CENTRE
(A UNIT OF NEEDS SOCIETY)
With Blood Components
(24 Hours Service)
Participation Certificate
MEDICAL OFFICER
THALASSEMIA NEEDS BLOOD CENTRE

**జనసముద్ర న్యూస్, వెల్దుర్తి మండలం, ఏప్రిల్ 21:**

అమరావతి సృష్టికర్త, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన రొండి ఆంజనేయులు (వెల్దుర్తి మండల క్లస్టర్ ఇంచార్జ్) తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ వారికి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram